ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఉష్ణోగ్రత (అంచనా)

6-6-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	40	28
తెనాలి	40	28
నరసరావుపేట	39	27
బాపట్ల	38	29
రెంటచింతల	40	28
చీరాల	38	29





మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



ప్రతిజ్ఞ చేస్తున్న రాజధాని ప్రాంత రైతులు, అధికారులు

ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్

పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత. పర్యావరణాన్ని పరిరక్షించడంలో దేశానికే ఏపీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి 50శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకుంటాం. వచ్చే పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రంలో 5.58 కోట్ల మొక్కలు పెంచాలని సంకల్పించాం. ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్ విసురుతోంది. వర్షాలు తగ్గిపోయాయి. భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. సాగు ప్రమాదంలో పడింది. ఫ్లోరైడ్ పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ ప్రమాదాల నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి.

-ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి.. ఆహ్లాదం

❖ సుందర నగరంగా రాజధాని ❖ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత ❖ ప్రతిఒక్కరూ పది మొక్కలు నాటి.. పెంచాలి
❖ ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో సీఎం చంద్రబాబు
❖ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలసి రాజధానిలో మొక్కలు నాటిన ముఖ్యమంత్రి

తుళ్లూరు, గుంటూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): 'దేవతల రాజధానిగా విలసిల్లి ప్రస్తుతం ఆంధ్రుల రాజధాని అయిన అమరావతి భవిష్యత్‌తరాలకు దిక్సూచిగా మారుతుంది. ప్రజా రాజధాని అమరావతిని ఆహ్లాదంగా.. సుందర నగరంగా తీర్చిదిద్దుతాం. మియావాకీ తరహా గార్డెన్లు, చైనా, కొరియా, జపాన్ వంటి దేశాల మొక్కలను పెంచి పచ్చదనంతో రాజధానిని నింపుతాం.' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం తుళ్లూరు మండలం అనంతవరంలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఏడీసీఎల్ పార్కులో చంద్రబాబు మొక్కలు నాటారు. అనంతరం సభా వేదిక వద్ద పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లలోని చేనేత వస్త్రాలతో, అరటి బోదెలతో రూపొందించిన ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతవరం హైస్కూలులో పదో తరగతి చదువుతున్న బాలిక భూక్యా మాలతి సభికులతో పర్యావరణ పరిరక్షణపై ప్రమాణం చేయించింది. నల్లమల అడవుల్లో 2 లక్షల ఎకరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి కోట్ల సంఖ్యలో విత్తన బంతులను వేసిన అంకారావును ఘనంగా సన్మానించారు. అదే వేదికపై ఆయనను రాష్ట్ర అటవీశాఖ సలహాదారుగా నియమిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. సభలో ముఖ్య మంత్రి ప్రసంగిస్తూ రాష్ట్ర విస్తీర్ణంలో 30.05 శాతం పచ్చదనం ఉందని 2047 నాటికి 50 శాతానికి తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసమే సీడ్ రాఖీ కార్యక్రమంలో ఏటా మహిళలు తమ అన్నదమ్ముల నక్షత్రాలకు చెందిన మొక్కల విత్తనాలతో తయారుచేసిన సీడ్ రాఖీలను కట్టాలని కోరారు. వాటిని నాటి తమకు రక్షణ కల్పించినట్లే ఆ మొక్కలకు కూడా సంరక్షణ కల్పించాలని కోరాలన్నారు. తద్వారా మొక్కల పెంపకంలో మహిళలు కీలక భూమిక పోషించాలన్నారు.

● కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

ఒక్క రోజే కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్నిస్తోందని చంద్రబాబు తెలిపారు. తడి పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తను ఇంట్లోనే కంపోస్టుగా వినియోగించుకుంటూ టెర్రస్, కిచెన్ గార్డెనింగ్ చేస్తే మంచిదన్నారు. మిగిలిన పొడి వ్యర్థాలను రీసైక్లింగ్, రీయూజబుల్ పద్ధతుల్లో పునర్వినియోగించుకుని కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు.

అంకారావులాగా మొక్కలు నాటతా: పవన్‌కల్యాణ్

ఫారెస్ట్ మ్యాన్ కొమెర అంకారావు కృషిని, సంకల్పాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కొనియాడారు. నల్లమల (మిగతా 6లో)



రాజధాని ప్రాంతం అనంతవరంలో మొక్కలు నాటుతున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు



స్టాల్స్‌లో వస్తువులను పరిశీలిస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

బాపట్ల మండలం సూర్యలంక నగర వనంలో లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కృష్ణప్రసాద్‌తో కలిసి మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ వెంకటమురళి



వన..మహోత్సాహం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లావ్యాప్తంగా వనమహోత్సవం ఉత్సాహంగా జరిగింది. గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున మొక్కలు నాటారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడతాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. బాపట్ల మండలం సూర్యలంక సమీపంలోని నగరం వనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ జె.వెంకటమురళితో కలిసి లోకసభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ మొక్కలు నాటి నీరు పోశారు.

-బాపట్ల(ఆంధ్రజ్యోతి)



సీసీ రోడ్డు



కాలువల నిర్మాణం

తీరనున్న బిల్లుల బాధలు

● 'ఉపాధి పథకం' బకాయిల చెల్లింపునకు ఏర్పాట్లు ● మూడు జిల్లాలో రూ.166.46 కోట్లు పెండింగ్
● కేంద్రం నుంచి నిధులు విడుదల

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి): అప్పులు చేసి మరీ ఉపాధి హామీ పథకం పనులు చేసిన వారికి బిల్లుల బాధలు తీరనున్నాయి. బిల్లులు చెల్లింపునకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. వారం రోజుల్లో బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉపాధి పథకం కింద సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, నీటి తొట్లు వంటి పను లను పల్లెల్లో పెద్ద ఎత్తున చేశారు. పనులు పూర్తిచేసి 8 నెలలు గడిచిపోయాయి. పాడి రైతులు నిర్మించుకున్న గోకులాలకు కూడా బిల్లులు చెల్లించ లేదు. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు సూమారు రూ.166.46 కోట్ల విలువైన బిల్లులు చెల్లించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నారు.

పల్లె పండుగ పథకం ప్రారంభంలో వారం వారం బిల్లుల చెల్లింపులు (మిగతా 6లో)

6



స్ర్కూటినీలు.. రూ.లక్షల వసూళ్లు

● దళారీ పాత్ర పోషిస్తున్న అకౌంటెంట్‌లు ● స్ర్కూటినీ వేయించేది, సెటిల్ చేసేది వాళ్లే
● లావాదేవీలు పరిశీలనతో కలెక్షన్లు

ఏఎన్‌యూ దూరవిద్య డిగ్రీ పరీక్ష ఫలితాల విడుదల

లెదర్ పార్కుకు.. స్థల పరిశీలన

● వినుకొండలో వెంకుపాలెం.. నకరికల్లులో గుండ్లపల్లికి తైవాన్ బృందం
● ఆసక్తి చూపుతున్న ప్రైమ్ ఏషియా కంపెనీ యూఎస్‌ప ప్రతినిధులు

వినుకొండటౌన్, నకరికల్లు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో లెదర్‌పార్కు ఏర్పాటుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. తైవాన్ దేశానికి చెందిన ప్రైమ్ ఏషియా(యూఎస్‌ప) కంపెనీ లెదర్‌పార్కు ఏర్పాటుకు ఆసక్తి చూపుతోంది. ఈ క్రమంలో ఆ కంపెనీ ప్రతినిధులు వినుకొండ మండలంలోని వెంకుపాలెం, నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో పర్యటించి భూములను పరిశీలించారు. వెంకుపాలెం సమీపంలోని సర్వే నెంబరు 1లో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలోని ప్రభుత్వ భూమిని, గుండ్లపల్లిలో సర్వే నెంబరు 702లో భూముల్ని ఈ బృందంలోని అమెరికన్ వనరుల ఉపాధ్యక్షుడు ఇన్‌షేర్, లెదర్‌పార్కు లీడర్ బ్రైస్లీ, ప్రాజెక్టు మేనేజర్ జేమ్స్‌లకు స్థానిక అధికారులు చూపారు. ఆయా భూముల బ్లూప్రింట్‌తో పాటు నీటి వనరులు తదితరాల గురించి కంపెనీ ప్రతినిధులు అధికా రుల నుంచి వివరాలు తీసుకున్నారు. వెంకుపాలెం సమీపంలోని సింగర చెరువు నీటిని విని యోగించుకోవచ్చని తహసీల్దారు సురేష్ నాయక్, సర్వేయర్ చండీరాణీ చెప్పారు. గుండ్లపల్లిలోని (మిగతా 6లో)



వినుకొండకు సమీపంలోని వెంకుపాలెం వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న లెదర్ పార్కు కంపెనీ ప్రతినిధులు

అట్టహాసంగా ప్రమాణం

● జీడీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ల బాధ్యతల స్వీకారం
● రైతులకు అన్ని విధాల సహకారం : మక్కెన మల్లికార్జునరావు
● రైతుబిడ్డగా సేవ చేస్తా : వడ్రాణం హరిబాబు



జీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మక్కెన మల్లికార్జునరావు



డీసీఎంఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న వడ్రాణం హరిబాబు

గుంటూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్ర ల్ బ్యాంకు, గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీల పాలకవ ర్గాలు గురువారం కొలువుదీరాయి. డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లుగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, వడ్రాణం హరిబాబు ప్రమాణ స్వీకారం చేశారు. మక్కెన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సమక్షంలో గుంటూరు బ్రాడీపేటలోని ఎన్టీఆర్ సహకారభవన్‌లో, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ సమక్షంలో కోర్టు రోడ్డులోని డీసీఎంఎస్ కార్యాలయంలో వడ్రాణం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారిని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. మక్కెన మాట్లాడుతూ రైతు బిడ్డ అయిన తాను రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తానన్నారు. గతంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి, ఎంతటి వారినైనా వదిలేదిలేదన్నారు. జీడీసీఎంఎస్ చైర్మన్‌గా రైతులకు సేవచేస్తా అని వడ్రాణం హరిబాబు తెలిపారు. రైతులకు సకాలంలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు గిట్టుబాటు ధరకు అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు.

రైతు శ్రీనాథ్ కుటుంబాన్ని ఆదుకుంటాం

● బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



నల్లబర్లీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి గొట్టిపాటిని కోరుతున్న రైతులు

పంగులూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు తలపనేని శ్రీనాథ్ కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. మండలంలోని జనకవరం గ్రామంలో గత నెల 23న ఆత్మహత్య చేసుకున్న శ్రీనాథ్ కుటుంబ సభ్యులను మంత్రి గురువారం పరామర్శించారు. శ్రీనాథ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనాథ్ కుటుంబానికి బీమా సాయంతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పిల్లలను చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. మండలంలోని కొండమూరు, చందలూరు గ్రామాల పరిధిలో పలు బాధిత కుటుంబాలను మంత్రి పరామర్శించారు. మంత్రి వెంట టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, కేవీ సుబ్బా రావు, కుక్కపల్లి ఏడుకొండలు, గుర్రం ఆదిశేఖర్, చింతల సహదేవుడు, కాటా అంజయ్య, అల్లంనేని స్వామి, బోరెడ్డి ఓబుల్‌రెడ్డి, పంగులూరు డీసీ అధ్యక్షుడు కుక్కపల్లి ఆంజనేయులు, బాచిన హరిబాబు, మస్తాన్‌వలి, సర్పంచ్ కృష్ణారావు, ము రకొండ సుబ్బారావు, ఆదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నార్నె సుబ్బా రావు, సిద్ధా, గుర్రం వెంకటరావు, చౌదరిబాబు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

పంగులూరు మార్కెట్ యార్డులో నల్లబర్లీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి గొట్టిపాటిని చందలూరులో రైతులు కోరారు. మంత్రి మాట్లాడుతూ పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు ప్రాంతాలలో పొగాకు నిల్వలు అధికంగా ఉన్నందున ఆ ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు అడ్డగడ సతీష్, అడ్డగడ సుబ్బయ్య, రావూరి రమేష్, పెంట్యాల వెంకటేశ్వర్లు, నార్నె శ్రీనివాసరావు,ఏడుకొండలు, రామాంజనేయులు పాల్గొన్నారు.

తీరనున్న బిల్లుల బాధలు

(5వ పేజీ తరువాయి)

జరిగాయి. మొదటి రెండు వారాలు చెల్లింపులు సక్రమంగా జరిగాయి. బిల్లులు వెనువెంటనే వస్తాయనే ఆశతో పెద్ద ఎత్తున పనులు చేశారు. పల్నాడు జిల్లాలో రూ.90.49 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.62.18, గుంటూరు జిల్లాలో రూ.13.79 కోట్లు బిల్లుల బకాయిలున్నాయి.

గోకులాల బిల్లుల పరిస్థితి అలానే ఉంది. పల్నాడు జిల్లాలో 702, బాపట్ల జిల్లాలో 691, గుంటూరు జిల్లాలో 383 షెడ్ల నిర్మాణం చేపట్టారు. వీటిలో పల్నాడులో 513, బాపట్లలో 539, గుంటూరులో 259 పూర్తి అయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మిగిలిన షెడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. విడతల వారీగా బిల్లులు చెల్లింపులు లేకపోవడంతో షెడ్ల నిర్మాణాలను పాడి రైతులు నిలిపివేశారు. అధిక శాతం షెడ్లు నాలుగు నుంచి ఆరు పశువుల యూనిట్ల నిర్మాణం చేపట్టారు. దాదాపు మూడు జిల్లాల్లో రూ.19 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉన్నట్లు ఉపాధి హామీ అధికారుల లెక్కలు తెలియజేస్తున్నాయి. గోకులాల బిల్లులు కూడా త్వరలోనే చెల్లించనున్నారు.

లెదర్ పార్కుకు స్థల పరిశీలన

(5వ పేజీ తరువాయి)

వనరుల గురించి తహసీల్దారు పుల్లారావు, డీటీ కొండారెడ్డి, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ తోట సిద్ధయ్య, వీఆర్వో కొండ కంపెనీ ప్రతినిధులకు వివరించారు.

2027లో ఉత్పత్తి ప్రారంభం..

ఆరు మిలియన్ డాలర్లతో(రూ.520 కోట్లు) స్థాపించి 2027లో ఉత్పత్తి ప్రారంభిస్తామని బ్రైస్లీ తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2026 లెదర్ పార్కును ఏర్పాటు చెయ్యాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. తొలుత తమిళనాడులో ఏర్పాటు చెయ్యాలని అనుకున్నామని, అయితే ఆంధ్రప్రదేశ్‌లో వనరులు అధికంగా ఉండడంతో ఇక్కడకు వచ్చామన్నారు. ఇక్కడ కంపెనీలో 2500 మంది ఉపాధి లభిస్తుందన్నారు. ఇండియా, బంగ్లాదేశ్ పారిశ్రామిక మేనేజర్ లెనిన్ మాట్లాడుతూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు లెదర్‌పార్కుపై ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారన్నారు. కంపెనీ ప్రతినిధులు సంతృప్తి మేరకు 100 శాతం వినుకొండకు లెదర్ పార్కు వస్తుందన్నారు. వీరి వెంట కంపెనీ గైడ్ గోపాలకృష్ణ, ఎమ్మెల్యే పీఏ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అమరావతి.. ఆహ్లాదం

(5వ పేజీ తరువాయి)

అటవీ పరిరక్షణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా పని చేస్తున్న కొమ్మిర అంకారావు లాంటివ్యక్తి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. అంకారావు గురించి తెలుసుకుంటున్న కొద్దీ ఆసక్తికరంగా ఉందని చెప్పారు. ఆయనకులాగా తాను కూడా కోటి మొక్కలు నాటాక సగర్వంగా మాట్లాడతానని చెప్పారు. ఈ ఏడాది కోటి మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుంటానన్నారు. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణంపై అవగాహన కలిగిన గొప్ప వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. నీరు-చెట్టు వంటి పనులు చంద్రబాబు హయాంలో విజయవంతంగా జరిగాయన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య, ఏడీసీ ఛైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథి, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఏకే.నాయక్, ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ, రాజధాని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.35 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

స్క్రూటినీలు.. రూ.లక్షల వసూళ్లు



● దళారీ పాత్ర పోషిస్తున్న అకౌంటెంట్‌లు
● స్క్రూటినీ వేయించేది, సెటిల్ చేసేది వాళ్లే
● లావాదేవీలు పరిశీలనతో కలెక్షన్లు

గుంటూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య సంస్థలపై స్టేట్ గూడ్స్ అండ్ సర్వీసు ట్యాక్స్ వేస్తున్న స్క్రూటినీలు ఆ శాఖలో కొంతమంది అధికారులకు, దళారులకు రూ. లక్షలు కురిపిస్తున్నాయి. కొంతమంది అకౌంటెంట్‌లు మధ్యవర్తుల ముసుగు ధరించి అధికారులకు చెప్పి స్క్రూటినీలు వేయించి.. వాళ్లే సెటిల్‌మెంట్ చేస్తూ అనతి కాలంలోనే భారీ మొత్తంలో నగదు పోగేసుకొంటున్నారు. తమ ఫరంపై ఎక్కడ స్క్రూటినీ వేస్తారోనని వ్యాపార వేత్తలు హడలిపోతున్నారు. ముఖ్యంగా పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు, బులియన్, పత్తి, మిర్చి వంటి వ్యాపారాలు చేసే ఫరంలే వీళ్ల టార్గెట్. ఒకేసారి ఐదు నుంచి పదేళ్ల వ్యాపార లావాదేవీలకు సంబంధించి రికార్డులు అడుగుతున్నారు. ఇక్కడ ఆర్‌సీ ఉంటే వేరే ఊరిలో ఉన్న ఎస్‌జీ ఎస్‌టీ ఆఫీసులో స్క్రూటినీ వేస్తున్నారు. ఒకటికి పది సార్లు ఆఫీసుల చుట్టూత తిప్పించుకొంటూ క్రమంగా వ్యాపార వేత్తలే లొంగి వాళ్లతో రాజీ బేరానికి వచ్చేలా చేసుకొంటు న్నారు. ఆదాయాన్ని బట్టి 10 శాతం వరకు డిమాండ్ చేస్తూ అందిన కాడికి వెనకేసుకొంటున్నారు.

గుంటూరులో ఇలా..

వివిధ రకాల వ్యాపారాలకు గుంటూరు జిల్లా పెట్టింది పేరు. పత్తి జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులు ఇక్కడ ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. మిర్చి ఎగుమతి ఫరంలు 385 వరకు ఏర్పాటయ్యాయి. దేశ, విదేశా లకు మిర్చి ఎగుమతి జరుగుతుంది. వీళ్ల టర్నోవరే ఏడాదికి రూ. 6 వేల కోట్లకు పైగానే ఉంది. బంగారు, వజ్రాభరణాల దుకాణాలు, షో రూంలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు అయితే ఇక్కడి నుంచి వేరే జిల్లాలే కాకుండా రాష్ట్రాలకు కూడా ఎగుమతి జరుగు తుంటాయి. కొన్ని ఫరంలు అయితే బ్యాంకు రుణాలు ఎక్కువ మొత్తంలో పొందేందుకు ఆదా యం ఎక్కువగా చూపిస్తుంటాయి. జీఎస్టీ వచ్చిన తర్వాత బిల్లుల్లోనే అంతా వచ్చేస్తుంది. ఇక్కడికి వచ్చే సరుకులపై ఐజీఎస్‌టీ జోడించి వస్తుంది. ఇక్కడ నుంచి విక్రయించే వాటిపైనా ఎస్‌జీఎస్‌టీ పడుతుంది. సర్వీసు సెక్టార్ లోనూ జీఎస్‌టీ వసూలు చేస్తారు. సేవా రంగంలో 18 శాతం వరకు జీఎస్‌టీ ఉంటుంది. కొన్ని సరుకులపై ఐదు శాతం పైగానే జీఎస్‌టీ వసూలు చేస్తారు.

వసూళ్లు తగ్గడంతో..

ఎలక్ట్రానిక్ విధానంలో ఇన్‌వాయిస్, వేబిల్లులు వచ్చిన తర్వాత చాలా వరకు వసూళ్లు తగ్గిపోవడంతో ఇప్పుడు జీఎస్‌టీ అధికారుల కన్ను స్క్రూటినీలపై పడింది. తొలుత ఆ శాఖలోని కింది స్థాయి ఉద్యోగి ఫోన్ చేసి.. వారి ఫరంపై పెద్ద స్క్రూటినీ పడబోతుందని, ఫలాన ప్రాంతానికి వచ్చి సెటిల్ చేసుకోమని చెబుతాడు. ఇటీవల కాలంలో పట్నంబజారు పరిసర ప్రాంతాల్లో ఇద్దరు వ్యాపారవేత్తలకు ఇలానే ఫోన్‌కాల్స్ వచ్చాయి. ఈ క్రమంలో ఫలాన నంబరుకు డబ్బులు పంపించమంటున్నారు. ఎవరైతే వాళ్ల దారిలోకి రారో అప్పుడు స్క్రూటినీ వేస్తున్నారు. ఇక్కడ ఆర్‌సీ ఉన్న వాళ్లకి వేరే ఊరికి రమ్మంటారు. కొన్ని సందర్భాల్లో పదేళ్ల క్రితం జరిగిన లావాదేవీలకు సంబంధించిన పత్రాలు కూడా అడుగుతున్నారు. ఈ స్క్రూటినీని ఒక పట్టాన తెగతెంచరు. ఆ వ్యాపారి తమ వద్దకు వచ్చేలా చేసుకొనేందుకు రెండు నెలలకు పైగానే ఫలాన ఇన్‌వాయిస్ తేడాగా ఉంది. అది తీసుకుర మ్మంటూ ఫోన్లు చేస్తుంటారు. మొత్తం ఆ వ్యాపారి ఎంత రేటుకు సరుకులు కొనుగోలు చేశారు, ఎంతకు విక్రయించారు, ఆదాయం ఎంత వచ్చిందనేది తేలుస్తారు. రూ. కోటి ఆదాయం వచ్చిందంటే 10 శాతం వరకు నగదు డిమాండ్ చేస్తారు. ఈ క్రమంలో కొంతమంది అకౌంటెంట్‌లు దళారీ పాత్ర పోషించి అంత ఇచ్చుకోలేడని చెప్పి కొంత తగ్గించమంటారు. ఇలా ఒక అంకెని ఖరారు చేసి ఎవరికి వాళ్లు పంచుకొంటారు. కొంతమంది అధికారులతో బాగా పరిచయం ఉన్న వాళ్లు కూడా ఈ వ్యవహారంలో బాగానే లాభ పడుతున్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

రూ.33.50లక్షల విలువైన బంగారు, వెండి స్వాధీనం

నరసరావుపేట లీగల్, జూన్ 5, (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా పరిధిలో కొంతకాలంగా ఏడు చోరీలకు పాల్పడిన ప్రకాశం జిల్లా దర్శి మండలం పోతవరం గ్రామానికి చెందిన నిందితుడు నాగమల్లేశ్వరరావును గురువారం అరెస్టు చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. నిందితుడి నుండి రూ.33.50 లక్షల విలువైన 380 గ్రాముల బంగారం, ఆరు కేజీల వెండి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నిందితుడు మద్యం, క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడినట్లు తెలిపారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లా దర్శి గ్రామానికి చెందిన ఉగ్ర ఆదినారాయణను రూ.9 లక్షలు అప్పు ఇవ్వకపోవడంతో.. నాగమల్లేశ్వరరావు 2018లో నిందితుడు రాజశేఖర్‌రెడ్డి, సురేష్, మన్యం కోటేశ్వరరావుతో కిడ్నాప్ చేసి అద్దంకి తీసుకొచ్చి హతమార్చినట్లు దర్శి పోలీస్‌స్టేషన్లో కేసు నమోదయిందని తెలిపారు. నిందితుడు బెయిల్‌పై వచ్చి పల్నాడు జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఏడు చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా ఇనుప రాడ్డుతో బీరువాలను పగలగొట్టి బంగారం, వెండి వస్తువులను దోచుకెళ్లేవాడని తెలిపారు. గతేడాది ఫిబ్రవరి 1న మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మెయిన్‌రోడ్డులో ఉన్న ఇంటిలో 350 గ్రాముల బంగారం, వెండి దొంగలించాడని వెల్లడించారు. వాటిని అమ్మడానికి తీసుకెళ్తుండగా.. గురువారం ఉదయం 10 గంటల సమయంలో మండలంలోని రావిపాడు గ్రామ శివారులో రూరల్ సీఐ రామకృష్ణ అరెస్టు చేసినట్లు తెలిపారు. డీఎస్పీ నాగేశ్వరరావు, రూరల్ సీఐలు రామకృష్ణ, చిలుకూరుపేట సుబ్బారాయుడు, ఎస్సైలు అనిల్ కుమార్, కిషోర్, అశోక్, పాతిమాల నేతృత్వంలో క్రైమ్ పార్టీ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం చాకచక్యంగా నిందితుడిని అరెస్ట్ చేయడం లో ప్రతిభ కనపరిచారు. వీరిని అభినందించి పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు రివార్డులు ప్రకటించారు.

సిబ్బందికి అభినందనలు..

పల్నాడు జిల్లా పోలీసులు కేసులను అత్యంత పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి.. పటిష్టంగా అభియోగపత్రాలు దాఖలు చేసి ఎనిమిది నెలల వ్యవధిలో నిందితులపై సమర్థంగా నేరాలు నిరూపించారు. ఆరు కేసుల్లో జీవిత ఖైదు, ఒక కేసులో మరణశిక్ష, ఒక పోక్సో కేసులో సుదీర్ఘ జైలు శిక్ష విధించేలా పోలీసులు కోర్టు మానిటరింగ్ సిస్టంతో కృషి చేశారని అభినందించారు. నరసరావుపేట, గురజాల డీఎస్పీలు నాగేశ్వరరావు జగదీష్ పాల్గొన్నారు.

రాజధాని రైతులకు ప్లాట్ల కేటాయింపు

తుళ్లూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన 15 గ్రామాలకు చెందిన 116 మంది రైతులకు గురువారం విజయవాడలోని ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో ఈ-లాటరీ విధానంలో 294 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 197 నివాస ప్లాట్లు కాగా 97 వాణిజ్య ప్లాట్లు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కృష్ణాయపాలెం, నవులూరు 1, 2, కురగల్లు 1, 2, నిడమర్రు 1, 2, పెనుమాక గ్రామ రైతులకు ఈ లాటరీ నిర్వహించగా, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తుళ్లూరు 1, 2, నెక్కల్లు, అనంతవరం, రాయపూడి 1, 2, కొండమరాజుపాలెం, శాఖమూరు, వెంకటపాలెం, వెలగపూడి, మందడం 1, 2, పిచ్చుకలపాలెం గ్రామ రైతులకు ఈ లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించడం జరిగింది. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సీఆర్‌డీఏ అధికారులు ప్రొవిజినల్ సర్టిఫికెట్లు అందజేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ అక్విజేషన్) ఎన్‌ఎస్‌వీబీ వసంత రాయుడు మాట్లాడుతూ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. ప్లాట్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి రుసుం వసూలు చేయబడదన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

పెదకాకాని, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో గురువారం జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్త ప్రాణ కోటికి నష్టం కలిగించే భూతాపాన్ని అరికట్టడానికి మొక్కలు నాటడం ఒక్కటే పరిష్కారమని తెలిపారు. అనంతరం పర్యావరణ విభాగం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వివిధ దేశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ విభాగాధిపతి ఆచార్య ఏవీ వీఎస్ స్వామి, ఛైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆచార్య బ్రహ్మోజీరావు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ దూరవిద్య డిగ్రీ ఫలితాల విడుదల

పెదకాకాని, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ ఏడాది మేలో జరిగిన డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలను వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే గంగాధరరావు, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం గురువారం విడుదల చేశారు. బీఏ, బీకాం, బీబీఏ ఆరవ సెమిస్టర్ పరీక్షలకు 6220 మంది విద్యార్థులు హాజరు కాగా 6143 మంది ఉత్తీర్ణ సాధించారు. కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు. పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య దిట్టకవి రామచంద్రన్, డిప్యూటీ రిజిస్టర్ సయ్యద్ జైలుద్దీన్, అసిస్టెంట్ రిజిస్టర్ కృష్ణవేణి, సూపరింటెండెంట్ జె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రేపల్లె, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని 11కేవీ జగనన్నకాలనీ పాలకుర్తి ఫీడర్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం కొన్ని ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నదని విద్యుత్‌శాఖ ఏడీఈ ఎ.శ్యామ్ సుధాకరబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని జగనన్నకాలనీ, మండలంలోని పోటుమెరక, రొయ్యల చెరువులు, పాలకుర్తి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

● కొల్లూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సరఫరాలో శుక్రవారం చిలుమూరు ఈపూరులంక సబ్‌స్టేషన్ పరిధిలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సుధాకరబాబు తెలిపారు. చిలుమూరు సబ్‌స్టేషన్ పరిధిలో చిలుమూరు, ఈపూరు, కొత్త చిలుమూరు, అనంతవరం, కొల్లూరులోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ఈపూరులంక సబ్‌స్టేషన్ పరిధిలో ఈపూరులంక, సుగ్గునలంక, పెదలంక, చిలుమూరులంక, కొల్లిపర మండలంలోని అన్నవరపు లంక, కొత్తూరులంక గ్రామాలకు విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

భట్టిప్రోలు (కొల్లూరు), జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శాంతకుమారి గురువారం తెలిపారు. శుక్రవారం పల్లెకోన ఫీడర్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పల్లెకోన, ఆళ్లమూడి, రాచూరు, కోనేటిపురం, జంపనివారిపాలెం, పడమటి పాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

6 నుంచి 9 వరకు పీ-4 కార్యక్రమాలు

కొల్లూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : పీ-4 కార్యక్రమాన్ని ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.నరసింహారావు తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పీ-4 కార్యక్రమానికి షెడ్యూల్ విడుదలైందని, ఐదుగురితో కూడిన బృందంతో మండల పరిధిలోని గ్రామాల్లో పీ-4 కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత షెడ్యూల్‌ను విడుదల చేశామని, షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో పీ-4 కార్యక్రమా న్ని సంబంధిత అధికారులు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమానికి గ్రామస్థాయి అధికారులు, బంగారు కుటుంబాలు, మార్గదర్శులు ప్రజాప్రతినిధులు తప్పకహాజరుకావాలని కోరారు.

పురపాలక సంఘానికి ట్రాక్టర్ డోజర్

బాపట్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణ పరిసరాల్లో రోడ్డు మార్జిన్‌లు, ఇతర ప్రదేశాలు చదును చేయటకు అవసరమైన ట్రాక్టర్ డోజర్‌ను మున్సిపల్ అధికారులు కొనుగోలు చేశారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు కొనుగోలు చేసిన దీనిని గురువారం మున్సిపల్ కార్యాలయానికి తీసుకొచ్చారు. కమిషనర్ జి.రఘునాథరెడ్డి, డీఈ ఎస్ఎస్ కృష్ణారెడ్డి దానిని పరిశీలించి ఉపయోగాలు గురించి సిబ్బందికి వివరించారు.

రెండు గ్రామాల్లో గ్రామసభలు

అమృతలూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రెండు గ్రామాల్లో వ్యవసాయాధికారులు గ్రామసభలు నిర్వహించారు. ప్యాపర్రు, యలవర్రు గ్రామాల్లో వ్యవసాయశాఖ వారి ముందస్తు ఖరీఫ్ సూచనలతో గ్రామసభలు నిర్వహించారు. ఏవో ఉయ్యూరు లోకేశ్వరి మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున పంట కాల్వలు బాగు చేయించుట, వరి విత్తనాల లభ్యత, ఎరువుల లభ్యతలపై రైతులతో చర్చించారు. జూలైలో కాల్వకు నీటి విడుదలకు వేసే వరి వెదసాగు, నారుమడులు పోసుకోవాలని రైతులకు సూచించారు. రైతు సేవ కేంద్రాలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సభల్లో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డి వామి దగ్ధం

భట్టిప్రోలు(కొల్లూరు), జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు వరిగడ్డి వామి దగ్ధమైన ఘటన గురువారం జరిగింది. మండల పరిధిలోని పెదలంక మధ్యగూడెంకు చెందిన నన్నేపాముల ప్రకాశంకు చెందిన ఏడు ఎకరాల గడ్డి వామి ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. రేపల్లె అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో రూ.70 వేలు విలువ కలిగిన గడ్డి దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. వీఆర్వో ప్రమాద సమాచారాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేశారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

భట్టిప్రోలు(కొల్లూరు), జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : పీఎంఎవై, ఎన్టీఆర్ కాలనీలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం భట్టిప్రోలులోని ఎన్టీఆర్ కాలనీలో గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ లక్ష్యాలను అధికారులు త్వరగా పూర్తి చేయించాలని సూచించారు. లబ్ధిదారులకు తక్షణమే బిల్లులు కూడా ఖాతాలో జమ అవుతున్నాయని, దీనిపై వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ, డిప్యూటీ ఈఈ సీతారామయ్య, హౌసింగ్ ఏఈ రేవతి పాల్గొన్నారు.

'సాగుకు సమాయత్తం'

వేమూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేమూరు, కుచ్చెళ్లపాడు గ్రామాల్లో గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సాగుకు సమాయత్తం కార్యక్రమం నిర్వహించారు. ఎంఏవో సునీత అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ మట్టి నమూనా తీసి పరీక్ష కేంద్రాలకు పంపి సాయిల్ హెల్త్ కార్డు ద్వారా ఎరువుల వాడకం విషయాలను వివరించారు. పచ్చిరొట్ట వల్ల ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో వీఏవోలు, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

● బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్


సూర్యలంక నగరవనంలో మొక్కలు నాటుతున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్లరూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బాపట్ల మండలం సూర్యలంక సమీపంలోని నగరవనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన కలెక్టర్ జె.వెంకటమురళితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మొక్కలను నరికేయటం వల్ల ప్రపంచంలో ఒక తీవ్రమైన పరిస్థితి ఏర్పడిందని అదే గ్లోబల్ వార్మింగ్ అని అన్నారు. ఎండాకాలంలో వర్షాలకు కారణం గ్లోబ్ వార్మింగ్ అని తెలిపారు. యునైటెడ్ నేషనల్‌లో సస్టైన్ డెవలప్‌మెంట్ రూల్స్‌లో 17సూత్రాలు ఉన్నాయని అందులో 7 సూత్రాలు పర్యావరణానికి సంబంధించినవేనన్నారు. భారతప్రధాని నరేంద్ర మోదీ 2047 నాటికి వికసిత్ భారత్ ఏవిధంగా ఉండాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ ఏ విధంగా ఉండాలో చెప్పారని అన్నారు. రాష్ట్రాన్ని మంచి వాతావరణంలో ఉంచేందుకు గ్రీన్ కవర్ కింద 2047 నాటికి 50శాతం ఉండేందుకు చర్యలు తీసుకోవటానికి సూచన చేశారని తెలిపారు. కలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. అదేవిధంగా కాలుష్యాన్ని నివారించటం పర్యావరణ సమతుల్యతను నిర్వహించటం లక్ష్యాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో కృషి జరుగుతుందని ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని తెలిపారు. చెట్లు నాటాలి అడువులను పెంచాలన్నారు. జిల్లాలోని 477 పంచాయతీలలో సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేయటకు చర్యలు తీసుకోవటమైనదని తెలిపారు. ఈ విధంగా పర్యావరణాన్ని కాపాడుకుంటూ భవిష్యత్తు తరాలకు మంచి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా మనందరం కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, అధికారులకు అటవీశాఖ వారు జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో ఆప్కో ఛైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, జిల్లా అటవీశాఖాధికారి కె.వినోద్‌కుమార్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవితకు ప్రోడీజీ విద్యాలయ

కర్లపాలెం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో పోటీతత్వాన్ని తట్టుకోవటానికి తప్పనిసరిగా విద్యార్థులు సీబీఎస్ఈ విద్యావిధానంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆ దిశగా అద్భుతమైన మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ ఏర్పాటు చేసిన ప్రోడీజీ విద్యాలయాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. పట్టణ శివారులోని సూర్యలంకరోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రోడీజీ విద్యాలయని గురువారం ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, డీఈవో ఎస్ పురుషోత్తం, ప్రకాశరరావులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

60శాతం పురోగతితో రాష్ట్రంలో బాపట్ల ప్రథమస్థానం

● కలెక్టర్ జె.వెంకటమురళి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పీ4 మార్గదర్శిల నమోదులో బాపట్ల జిల్లా 60శాతం పురోగతి సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పీ4, యోగాంధ్ర, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై అనుబంధశాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లతో గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మార్గదర్శిలతో గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి పీ4 అమలుపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇప్పటివరకు 3వేల మంది మార్గదర్శిలు పీ4లో నమోదైనట్లు చెప్పారు. ఎంపీడీవో, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, వెలుగు ఏపీఎంలు కమిటీలుగా ఏర్పడి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో అమలు చేసే బాధ్యత మండలస్థాయి అధికారులపై ఉందన్నారు.

● పర్యావరణ పరిరక్షణలో భాగంగా మడ అడవుల మొక్కలు నాటడానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ జూలై నెలలో బాపట్లజిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. ఐటీసీ కంపెనీ 80వేల మొక్కలను పంపిణీ చేస్తుండగా ఆ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు.

● యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా నుంచి 5.24 లక్షల మంది ప్రజలు సభ్యులుగా నమోదయ్యారని కలెక్టర్ చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమంలో బాపట్ల జిల్లా 7వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సమావేశంలో సీపీవో శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, డ్వామా పీడీ విజయలక్ష్మీ, సమగ్రశిక్షాభియాన్ ఏపీసీ నాగిరెడ్డి, డీఈవో ఎస్.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు రూ.5.72 కోట్ల రాయితీ సొమ్ము

బాపట్ల జిల్లాలో పరిశ్రమలకు 5.72 కోట్ల రూపాయల రాయితీ సొమ్ము విడుదలైనట్లు కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా పరిశ్రమల ఎగుమతుల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల కోసం 202 దరఖాస్తులు చేసుకోగా కమిటీ పరిశీలించి అనుమతులు మంజూరు చేసిందన్నారు. 186 పరిశ్రమలకు రూ.5.72 కోట్ల రాయితీ సొమ్మును మంజూరైనట్లు వివరించారు. జిల్లా సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలు నెలకొల్పుటకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రాధాన్య రంగాలకు సంబంధించిన వార్షిక పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వై.రామకృష్ణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డు డీడీఎం రవికుమార్, ఎల్‌డీఎం శివకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, ఫ్యాప్సియా సభ్యులు పాల్గొన్నారు.

బోర్డు మార్చారు.. చెత్త తొలగించారు

ఎఫెక్ట్



పేర్ల మార్పుతో బోర్డు


చెత్తా చెదారం తొలగించి శుభ్రం చేస్తున్న దృశ్యం

బాపట్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : సచివాలయ సిబ్బందికి కొరవడిన చిత్తశుద్ధి వెంటాడుతున్న ప్లాస్టిక్ భూతం అంటూ ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనాలకు ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. వెంటనే రోడ్డుపక్కనే వేసిన చెత్తాచెదారం తొలగించాలని, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం బోర్డుపై ప్రస్తుతం పనిచేసే వారివి ఏర్పాటు చేయాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీనిపై స్పందించిన సచివాలయ సిబ్బంది బోర్డుపై పేర్లు మార్చి అక్కడ వేసిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. దీంతో ఆప్రాంత ప్రజలు, తీరానికి వచ్చే పర్యాటకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మెడికల్ కళాశాల ప్రైవేట్‌పరం చేయాలనుకుంటే కోర్టుకు వెళతాం

● మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): వైద్యవిద్యను పేద విద్యార్థులకు అందుబాటులో తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తే కోర్టుకు వెళతామని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్లలో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తయితే ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కావున పాలకులు దీనిపై దృష్టి సారించి మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పోలీసుల పనితీరు దారుణంగా ఉందన్నారు. తెనాలిలో పోలీసులు దురుసుగా ప్రవర్తించటం పట్ల సభ్యసమాజం విమర్శిస్తుందన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టటం సరికాదన్నారు. సమావేశంలో వైసీపీనాయకులు నక్కా వీరారెడ్డి, జోగి రాజా, చేజర్ల నారాయణరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, పీటా వెంకటేశ్వరరావు,బివి.రత్నగుప్తా, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం కోసం పర్యావరణాన్ని రక్షించుకోవాలి

● టీడీపీ అధికార ప్రతినిధి విజయబాబు

వేమూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : సంపూర్ణ ఆరోగ్యం సొంత కావాలి అంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పరిసరాలను పచ్చని మొక్కలతో నింపాలని బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు పేర్కొన్నారు. గురువారం మండల పరిధి గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వ వైద్యశాల వద్ద జరిగిన కార్యక్రమాల్లో విజయబాబు పాల్గొని మొక్కలు నాటారు. బలిజేపల్లిలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ పాల్గొని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధి పథకం కూలీలు పాల్గొన్నారు.

గాజుల్లంకలో వన మహోత్సవం

కొల్లూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని ఎంపీడీవో కె.నరసింహారావు పేర్కొన్నారు. గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని గాజుల్లంకలో వన మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


గాజుల్లంకలో మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎంపీడీవో

కార్మికుల పనిగంటలు పెంచడం హేయం

● సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్

రేపల్లె, జూన్ 5(ఆంధ్రజ్యోతి): కార్మికుల పనిగంటలు 8 గంటల నుంచి 10 గంటల పెంపుదలను వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ అన్నా రు. గురువారం కార్మికుల పనిదినాలను పెంచటంతో సీఐటీయూలు, కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది గడిచిన ప్రభుత్వం నిన్న మంత్రివర్గంలో పెట్టుబడిదారులకు లాభం చేసేలా కార్మికుల పనిగంటల పెంపుదల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశంలో ఇప్పటికే కేంద్రప్రభుత్వం లేబర్ కోడ్ పేరుతో కార్మికుల హక్కులపై దాడి చేస్తుంటే అదేబాటలో రాష్ట్రంలో ఏడాది గడిచిన కూటమి పాలన నిన్న మంత్రివర్గ సమావేశంలో కార్మికులపై పెనుదాడి చేసిందన్నారు. కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 8గంటల పనిదినాన్ని పెంచటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తక్షణమే పెంచిన రెండు గంటల పనిదినాన్ని తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యూ రామకృష్ణ, ప్రసాద్, ప్రభాకరరావు, రమేష్, సుబ్బారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కూటమి లక్ష్యం

● జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్


జనసేన కార్యకర్తలతో కలిసి కరపత్రాలు విడుదల చేస్తున్న సురేష్

బాపట్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, పేదవారికి సంక్షేమ ఫలాలు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జనసేన నాయకుడు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం మండలాల్లో విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జనసేనపార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మారావుగౌడ్, మాడా శ్రీనివాసరావు, శ్రీను, మురళి, గొట్టిపాటి శ్రీకృష్ణ, రాజశేఖర్, రవి, కారుమూరి అంజనేష్, బండిరామ్మూర్తినాయుడు, పెద్దిసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా నూకాలమ్మ ఆలయ వార్షికోత్సవం


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బూతుమల్లిలో ఉన్న గ్రామ దేవత శ్రీనూకాలమ్మ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకం జరిపి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమలు సమర్పించారు. విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మహాశాంతి హోమం జరిపారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాలుగువేల మందికి అన్నదానం చేశారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. జొన్నలగడ్డ విజయబాబు, అమ్మిశెట్టి కిషోర్‌బాబు, వేమూరు శేషబాబు, తుమ్మల మదనమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● డీఎస్పీ అవుల శ్రీనివాసరావు


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ అవుల శ్రీనివాసరావు

రేపల్లె, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రానున్న బక్రీద్ పండుగను ప్రతి ఒక్కరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ అవుల శ్రీనివాసరావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో హిందూ, ముస్లిం, ఆర్ఎస్ఎస్ కమిటీ సభ్యులకు పీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్న ప్రాంతాలకు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తామని సూచించారు. పండుగను శాంతియుతంగా అందరూ కలిసిమెలిసి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ మల్లికార్జున్‌రావు, మున్సిపల్ కమిషనర్, ముస్లిం పెద్దలు, బీజేపీ, ఆర్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుపై అవగాహన సదస్సులు

చెరుకుపల్లి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌సాగుకు సమయం ఆసన్నం అవ్వడంతో మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీగంగాధర్ మండలంలోని ప్రతి గ్రామంలో సాగుకు సమాయత్తంపై గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. రైతులకు కౌలు రైతుకార్డులు అందడం పచ్చిరొట్ట ఎరువుల వాటి ప్రయోజనాలు గురించి వివరించారు.

విద్యాసంస్కరణలను క్షేత్రస్థాయిలో అమలుచేయాలి

● డీఈవో ఎస్ పురుషోత్తం

బాపట్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యావిధానంలో నూతనంగా తీసుకొచ్చినటువంటి విద్యాసంస్కరణలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని డీఈవో ఎస్ పురుషోత్తం తెలిపారు. పట్టణంలోని సరస్వతీ మెమోరియల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డీఆర్పీలకు మూడురోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. జిల్లా నుంచి 106మంది డీఆర్పీలను వివిధ సబ్జెక్ట్‌ల్లో ఎంపిక చేసి ఎస్ఆర్పీల ద్వారా శిక్షణ ఇచ్చారు. డీఈవో ఎస్ పురుషోత్తం, డీసీఈబీ సెక్రటరి డి.ప్రసాదరావు, ఎస్సీ ఈఆర్‌టీ ప్రొఫెసర్ ఉప్పాల శివలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణానంతరం పాఠ్యపుస్తకాల అభివృద్ధి, అకడమిక్ క్యాలెండర్, అసెస్‌మెంట్ బుక్‌లెట్స్, క్లస్టర్ కాంప్లెక్స్‌ల ఉపాధ్యాయుల హ్యాండ్‌బుక్, హెచ్‌పీసీ, లీప్‌యాప్, దీక్ష, కరికులం డెవలప్‌మెంట్, టీచ్‌టూల్ మొదలగు అంశాలపై సమగ్రశిక్షణ ఇచ్చారు. 9, 10, 11 తేదీల్లో జరిగే డివిజన్ స్థాయి శిక్షణలో జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పాల్గొన్నట్లు డీఈవో తెలిపారు. కార్యక్రమంలో షైనంపాడు డైట్ లెక్చరర్‌లు సర్దార్ పాపారాయుడు, విజయకృష్ణ పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో పర్యావరణ దినోత్సవం


వ్యవసాయ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న అసోసియేట్ డీన్ ప్రసూనారాణి

బాపట్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ పి.ప్రసూనారాణి అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి వసతి గృహ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డాక్టర్ రవేంద్రారెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ జాకబ్, డాక్టర్ విజయప్రకాష్, డాక్టర్ అక్షయ్‌కుమార్, డాక్టర్ రాజేశ్వరి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరిపారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం.. భూతాపాన్ని తగ్గిద్దాం

● ప్రిన్సిపాల్ జి.దుర్గాప్రసాదరావు

బాపట్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్ కాలుష్యం నానాటికి భూతాపాన్ని ఉధృతం చేస్తుందని దీనిని తరిమికొట్టాలని సరస్వతీ మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.దుర్గా ప్రసాదరావు పిలుపునిచ్చారు. కళాశాల ఆవరణంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఫోరంఫర్‌బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

● మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయంలో పారాలీగల్ వలంటీర్ పఠాన్ మహ్మద్‌ఖాన్ చెట్లు పరిరక్షించే విషయంలో, ప్లాస్టిక్‌వాడకం నిషేదం గురించి వివరించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఊట్ల రామారావు, రోజ్ సంస్థ అధినేత ప్రసాద్, సీడీపీవో లక్ష్మీ పార్వతి, సూపర్‌వైజర్‌లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

● బాపట్ల ఆర్టీసీ డిపో ఆవరణంలో డిపో మేనేజర్ బి.శ్రీమన్నారాయణ సిబ్బందితో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కర్లపాలెం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం హైస్కూల్లో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పేరలి అయుష్‌శాఖ డాక్టర్ సిద్దార్థ, ఎంఈవో-1, 2 మనోరంజని, విజయశ్రీ, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, ఏపూరి భూపతిరావు తదితరులు పాల్గొన్నారు.

● పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ బీఎస్ నారాయణభట్టు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సూర్యలంక తీరంలోని అటవీశాఖ నగరవనంలో రెడ్‌క్రాస్ సభ్యులతో కలిసి ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

ప్రకృతిని కాపాడుకోవాలి : ఇనకొల్లు పోలీసురావు

కర్లపాలెం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రకృతిపై మనకు ఎంత హక్కు ఉందో దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనదేనని కర్లపాలెం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక రెడ్‌క్రాస్ కార్యాలయం నందు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలి : ఎస్ఐ

పిట్టలవానిపాలెం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీలింగోద్భవస్వామివారి దేవస్థానంలో చందోలు ఎస్ఐ ఎం.వెంకటశివకుమార్ కుటుంబసభ్యులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

● సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ఎ.ఏలీషాబాబు, మండలపరిషత్ సూపరింటెండెంట్ బి.మధుసూదనరెడ్డి, వైద్యాధికారులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొని వైద్యశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో మొక్కలను నాటారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి : ఆర్డీవో


పట్టణంలో మొక్కలు నాటుతున్న ఆర్డీవో రామలక్ష్మి

రేపల్లె, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పలుప్రాంతాల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం కాలుష్యకోరల్లో నుంచి విముక్తి కావాలంటే మొక్కలను తప్పనిసరిగా పెంచాలన్నారు. అదేవిధంగా పట్టణ, గ్రామాల్లో రహదారుల వెంబడి ఖాళీ ప్రదేశాల్లో కాల్వకట్టలపై మొక్కలను నా టి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వివిధ రకాల మొక్కలను అందిస్తుందని ఆ మొక్కలను నాటాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, ఛైర్‌పర్సన్ కట్టామంగా, వైస్‌ఛైర్మన్ టీకేవీ గుప్తా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ పర్యావర ణ దినోత్సవం సందర్భంగా జాతీయ ఉపాధి కల్పనలో భాగంగా మండలంలోని గ్రామపంచాయతీల్లోని 16 ఫార్మ్ పాంట్స్ గట్లపై కొబ్బరి, మామిడి, జామ, నిమ్మమొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో జానకిరామయ్య పాల్గొన్నారు.

ఆరుగురు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

చెరుకుపల్లి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆరుగురు విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారని ఎంఈవో లాజరు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో వనజాచంద్ర పబ్లిక్ స్కూల్‌కి చెందిన తోటసాయి జస్వంత్, పగడం పవన్‌కుమార్ రెడ్డి, చందవోలు లక్ష్మీప్రియ, శౌంరి షణ్ముఖ చైతన్య, జడ్పీహెచ్ఎస్ గుళ్ళపల్లికి చెందిన షేక్ అఫ్రీన్, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ కావూరుకు చెందిన మెరజ్యోతు శివలక్ష్మీ బాయ్ ఎంపికయ్యారన్నారు.

డేటా లేదు!

● వెబ్ ల్యాండ్‌లో ఓకే.. వీవీఏ లాగిన్‌లో మిస్సింగ్

● అన్నదాత సుఖీభవ లబ్ధిపై ఆందోళన

నకరికల్లు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ, ప్రధాన మంత్రి కిసాన్ యోజనకు దరఖాస్తు చేసుకొనే రైతులకు రైతు సేవా కేంద్రాల్లో సంబంధిత తమ డేటా కన్పించకపోవడం ఇబ్బందికరంగా మారింది. తహసీల్దార్ కార్యాలయాల్లోని వెబ్ ల్యాండ్ డేటాలో అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ.. ఆ డేటా రైతు సేవా కేంద్రాల్లోని వీఏఏ లాగిన్‌లో కన్పించడం లేదని చెబుతున్నారు. తమ సమస్యను ఎవరు పరిష్కరిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. వెబ్ ల్యాండ్‌లో తప్పులు దొర్లిన పత్రాలను రైతు సేవా కేంద్రాల నుంచి నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి పంపి.. తిరిగి ఆన్‌లైన్‌లో వీఏఏ లాగిన్‌కు పంపుతున్నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

సమస్యకు పరిష్కారం చూపండి

సాంకేతికపరంగా విలేజ్ అగ్రికల్చర్ లాగిన్‌లో రాష్ట్రంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ సమస్య ఉంది. వెబ్ ల్యాండ్‌లో అన్ని సక్రమంగా ఉన్నా వీఏఏ లాగిన్‌లో తమ వివరాలు లేవని వ్యవసాయ సహాయకులు తెలియజేయడంతో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలు తమకు వర్తిస్తాయో లేవో నని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆందోళన వద్దు: జిల్లా వ్యవసాయ అధికారి మురళీ

వీఏఏ లాగిన్‌లో కన్పించని రైతుల వివరాలను మండలాల వారీగా సేకరించి వ్యవసాయ కమిషనరేట్‌కు పంపేందుకు సిద్ధంగా ఉన్నాం. రైతుల ఆందోళన చెందాల్సిన పనిలేదు. ప్రభుత్వం గ్రీవెన్స్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తుంది.

ఉండవల్లి గుహల చిత్రంతో.. పోస్టు కార్డు విడుదల



పోస్టు కార్డులను ప్రదర్శిస్తున్న పోస్టల్ అధికారులు

తాడేపల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ప్రఖ్యాత ఉండవల్లి గుహలకు భారతీయ పోస్టల్ శాఖ ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు జిల్లా తాడేపల్లి మండల పరిధిలో ఉన్న ఉండవల్లి గుహల వద్ద గురువారం పోస్టల్ అధికారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి గుహల చిత్రంతో కూడిన పోస్టు కార్డును విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోస్ట్ మాస్టర్ జనరల్ డీవీఎస్ఆర్ మూర్తి, డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ సంక్లిష్ నేత, సూపరింటెండెంట్ ఆఫ్ ఆర్కియాలజీ దేవీంద్రనాథ్ బోయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. పోస్టుకార్డుపై ఉన్న ముద్ర ఉండవల్లి గుహల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ గుంటూరు డివిజన్ యలమందయ్య, అసిస్టెంట్ సూపరింటెండెంట్ మంగళగిరి రాధాకృష్ణమూర్తి, తాడేపల్లి సబ్‌పోస్ట్ మాస్టర్ ఏడుకొండలు, పోస్టల్ సిబ్బంది సన్నీ, వంశీ, కృష్ణారెడ్డి, గోపి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

హాట్ టాపిక్‌గా.. గుంటూరు ఏఓ పోస్టు

ఐదేళ్లు కాకున్నా బదిలీ కోసం పట్టు

గుంటూరు సిటీ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టు కోసం మినీ యుద్ధమే జరుగుతోంది. ఆ పోస్టులోకి వచ్చేందుకు కొందరు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు అత్యంత వివాదాస్పదంగా మారాయి. ఈ పరిణామాలపై వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు దృష్టిసారించారు. ఒకే చోట ఐదేళ్ల సర్వీస్ దాటిన వారిని కచ్చితంగా బదిలీ చేయాలని జీఓలో పేర్కొన్నారు. రెండేళ్ల సర్వీస్ దాటిన వాళ్లు కూడా రిక్వెస్టు బదిలీకి అర్హులని నిబంధన రూపొందించారు. వ్యవసాయ శాఖ జోన్ -3 పరిధిలోకి వచ్చే ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు మూడు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు మాత్రమే ఐదేళ్ల సర్వీస్ కాలం పూర్తి అయ్యింది. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో పనిచేస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు బదిలీ కోసం నిర్ణయించిన సర్వీస్ ఇంకా పూర్తి కాలేదు. కానీ, నెల్లూరు లో పనిచేస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాత్రం తనకు గుంటూరులో పోస్టింగ్ కావాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. సదరు అధికారిని ఆ పోస్టు లో నియమించాలంటే గుంటూరులో పనిచేస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌ను బదిలీ చేయాలి. అందుకు నిబంధనలు ఒప్పుకోవు. సర్వీస్ కాలం పూర్తి కానందున సదరు అధికారిని బదిలీ చేసే అవకాశం లేదని వ్యవసాయ అధికారులు అంటున్నారు. నెల్లూరుకు చెందిన అధికారి మాత్రం తనకు గుంటూరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టు మాత్రమే కావాలని పట్టు పడుతూ ఉండటం చర్చనీయాంశంగా మారింది. అదే పోస్టులో ఉన్న మరో అధికారి బదిలీ కాకుండా ఖాళీ చూపించడం సాధ్యం కాదని ఉన్నత అధికారులు అంటున్నారు. వాస్తవాలు ఇలా ఉంటే సదరు అధికారి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ను కలిసినట్లు ప్రచారం ప్రారంభం అయ్యింది. ఈ బదిలీ ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా తాము ఏమీ చేయలేమని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

బ్యాంకు అక్రమార్కులను వదిలిపెట్టేది లేదు

● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

● జీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా మక్కెన మల్లికార్జునరావు బాధ్యతల స్వీకారం


చైర్మన్ మల్లికార్జునరావును అభినందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు


చైర్మన్ మక్కెనకు అభినందనలు తెలుపుతున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, జంగా కృష్ణమూర్తి

గుంటూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమక్షంలో గుంటూరు బ్రాడీపేటలోని ఎన్‌టీఆర్ సహకార భవన్‌లో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి అచెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ హయాంలో జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో రూ.కోట్ల అక్రమాలు జరిగాయని మండిపడ్డారు. దీనిపై అసెంబ్లీ స్థాయిలో సభా సంఘం వేశామన్నారు. అక్రమాలపై ఇప్పటికే నివేదిక కూడా వచ్చిందని , అక్రమార్కులపై క్రిమినల్ చర్యలకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. ఎవరికి రుణాలిచ్చారో, ఎలా ఇచ్చారో, ఎంత ఇచ్చారో కూడా లెక్కల్లేని పరిస్థితులున్నాయని మండిపడ్డారు. ఈ దఫా కౌలు రైతులకు కూడా సెంట్రల్ బ్యాంకు ద్వారా రుణాలు అందించేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీలైనంత త్వరలో ఎన్నికలు జరిపి సహకార వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. ప్రాథమిక పరమితి సంఘాలు, సెంట్రల్ బ్యాంకులను కంప్యూటీకరణ జరుపుతున్నామని, ఈ నెల నుంచే అన్నీ ఆన్‌లైన్‌లోనే లావాదేవీలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. త్వరలోనే పీఏసీఎస్‌లకు కూడా త్రీమెన్ కమిటీ వేస్తామన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన మక్కెన మల్లికార్జునరావు ఈ పదవికి వన్నె తెస్తారన్నారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ తాను రైతు బిడ్డనేనని, రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తానన్నారు. గతంలో జరిగిన అక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఎంతటి వారినైనా వదిలేదిలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనందబాబు, చదలవాడ అరవిందబాబు, ఎండీ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, ధూళిపాళ్ల నరేంద్ర, భాష్యం ప్రవీణ్, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, టీటీడీ బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్సీలు రాయపాటి శ్రీనివాస్, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మాజీ ఎమ్మెల్సీలు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, నన్నపనేని రాజకుమారి, టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావులు, మక్కెన మల్లికార్జునరావుకు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాడీపేటలోని బ్యాంకు ఆవరణలో మంత్రి అచ్చెన్నాయుడు మొక్కను నాటారు.

రైతు బిడ్డగా సేవ చేస్తా

● డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు

● బాధ్యతల స్వీకారం, పలువురి అభినందనలు


చైర్మన్ హరిబాబుకు పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

గుంటూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రైతు బిడ్డగా అవకాశం దక్కిందని, డీసీఎంఎస్ చైర్మన్‌గా రైతులకు సేవ చేస్తా అని వడ్రాణం హరిబాబు పేర్కొన్నారు. గుంటూరు కోర్టు రోడ్డులో ఉన్న జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కార్యాలయంలో చైర్మన్‌గా హరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వడ్రాణం హరిబాబుకు వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు తెలియజేశారు. రైతులకు మరింత మెరుగైన సేవలందించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు గిట్టుబాటు ధరలకు అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. రైతన్నకు అన్ని సందర్భాల్లో అండగా నిలుస్తానన్నారు. సంస్థకు జాగర్లమూడి చంద్రమౌళి వంటి ఎందరో పెద్దలు చైర్మన్లుగా వ్యవహరించారని, వారి పేరు ప్రఖ్యాతలకు మరింత వన్నె తెచ్చేలా పనిచేస్తానన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ తొలి నుంచి కష్టించే మనస్తత్వం వడ్రాణం హరిబాబుదన్నారు. పార్టీ కోసం పనిచేసిన ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన డీసీఎంఎస్ చైర్మన్ పదవి కట్టబెట్టడం ముదావహమన్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పుష్పగుచ్ఛంతో హరిబాబుకు అభినందనలు తెలిపారు. టీడీపీ నాయకులు పాటిబండ్ల నాగేశ్వరరావు, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ డి.హరిగోపాలం, కార్యాలయ మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కల్తీ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైఎస్ జగన్

● ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



పొన్నూరుటౌన్, జూన్ 5: కల్తీ రాజకీయాలకు జగన్ అడ్రస్‌గా మారారని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గురువారం విమర్శించారు. నాసిరకం మద్యం కంపెనీలు, మద్యం అమ్మకాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారన్నారు. మద్యం దుకాణాలలో డిజిటల్ చెల్లింపులు చేయనియకుండా కోట్లాది రూపాయలు పక్కదారి పట్టించారని విమర్శించారు. ప్రభుత్వం మద్యం డిపోలను 15 ఏళ్లకు తాకట్టు పెట్టిన ఘనత వైసీపీ పాలకులదేనన్నారు. వందల కేజీల బంగారం, ముడుపుల రూపంలో స్వీకరించారని ఆ ముడుపుల నగదును గత ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు వినియోగించారని ఆరోపించారు. ఒక్క మద్యం అమ్మకాల్లోనే ఇన్ని అక్రమ దోపిడీలు బయట పడుతున్నాయన్నారు. కల్తీ మద్యం కాసుల వెనుక అనేక మంది వైసీపీ కీలక నేతలు ఉన్నారని అనుమానాలు వ్యక్తం చేశారు. ఓడించిన ప్రజల మీద అక్కసుతో ఉన్మాదులను ఉసిగొలిపి వైసీపీ అధ్యక్షుడు తాడేపల్లి ప్యాలెస్ నుంచి బెంగళూరు ప్యాలెస్‌కు వెళ్లి సేద తీరుతున్నారన్నారు.

పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

● రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు


ధర్నాలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు, పాల్గొన్న పొగాకు రైతులు

గుంటూరు(తూర్పు), జూన్ 5(ఆంధ్రజ్యోతి): పొగాకు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. తక్షణమే బర్లీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గురువారం గుంటూరు విద్యానగర్ జీపీఐ పొగాకు కంపెనీ ఎదుట రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఆయన ప్రసంగించారు. బర్లీ పొగాకు కొనుగోళ్లపై రైతులు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంలో ఉన్నారని పేర్కొన్నారు. పంట తాము కొనుగోలు చేస్తామంటూ రైతులకు సంతకం లేని బాండ్లు ఇచ్చిన కంపెనీలు ఇప్పుడు మొహం చాటేశాయన్నారు. నల్ల, తెల్ల బర్లీ పొగాకు ఇప్పటి వరకు కేవలం 4 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోలు చేశారని, సాగులో ఇది కేవలం 10 శాతం మాత్రమేనని తెలిపారు. నెల రోజులుగా జరుగుతున్న ఆందోళనల కారణంగానే ఈ కొనుగోళ్లు జరిగాయని చెప్పారు. జీపీఐ సంస్థ 10 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తామని రైతులకు బాండ్లు ఇచ్చి.. కేవలం రెండు మిలియన్ కేజీలు కొనుగోలు చేసి తప్పుకుందని విమర్శించారు. ఈ నెల 10 నుంచి కొనుగోళ్లు ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటనను స్వాగతిస్తున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ త్వరలో ప్రారంభించే కొనుగోళ్లలో దళారులు ప్రమేయం లేకుండా చూడాలని కోరారు. తొలుత సన్నకారు, కౌలు రైతుల వద్ద ఉన్న అలాగే గతంలో తిరస్కరించిన పొగాకు కూడా కొనుగోలు చేయాలన్నారు. అనంతరం సంస్థ ప్రతినిధులకు వినతి పత్రం అందజేశారు. రైతులకు ఇచ్చిన బాండ్ల మేరకు పొగాకును కొనుగోలు చేస్తామని ప్రతినిధులు హామీ ఇచ్చినట్లు రైతు సంఘ నాయకులు తెలిపారు. నిరసనలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య, ప్రభాకర్ రెడ్డి, వై.రాధాకృష్ణమూర్తి, రంగారావు, కంచుమాటి అజయ్, నరసింహారావు, నాగేశ్వరరావు, నల్లమడ రైతు సంఘ నాయకుడు కొల్ల రాజమోహన్, పలు జిల్లాల రైతులు పాల్గొన్నారు.

'మక్కెన'ను సన్మానించిన జడ్పీ చైర్‌పర్సన్



గుంటూరు సిటీ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): జీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మక్కెన మల్లికార్జునరావును జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా సన్మానించారు. గురువారం సాయంత్రం బ్రాడీపేటలోని జీడీ సీసీ ప్రధాన కార్యాలయంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో మక్కెనకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు బిడ్డకు ఉన్నత పదవి దక్కడం గొప్ప విషయమన్నారు.

ఎం ఆధార్ యాప్‌తో.. రైల్వే ప్రయాణికుల గుర్తింపు ధ్రువీకరణ

గుంటూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఇతర దేశాల నుంచి అక్రమంగా చొరబడి నకిలీ ఆధార్ కార్డుతో ఉంటున్న వారి ఏరివేతకు తన వంతు పాత్ర పోషించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. అందులో భాగంగా గురువారం రైల్వేబోర్డు డైరెక్టర్ ప్యాసింజర్ మార్కెటింగ్(కోఆర్డినేషన్) ప్రవీణ్‌కుమార్ నుంచి అన్ని రైల్వే జోన్ల ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్లకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఉత్తరాది రాష్ట్రాల్లో కొంతమందిని తనిఖీ చేయగా వేల సంఖ్యలో బంగ్లాదేశీయులు ఉంటున్నట్లు తేలింది. వాళ్లంతా నకిలీ ఆధార్ కార్డులు కలిగిఉన్నారు. వాటిని వినియోగించి దేశమంతటా సంచరిస్తూ ఉద్యోగాలు పొందుతున్నారు. ఈ విషయం రైల్వేబోర్డు దృష్టికి వెళ్లడంతో భారతీయుల వలే వేషధారణ కలిగి ఉన్న విదేశీయులకు చెక్ పెట్టాలనే నిర్ణయానికి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల గుర్తింపుని పకడ్బందీగా తనిఖీ చేసేందుకు అవసరమైన యంత్రాంగాలను వినియోగించుకోవాలని జోన్లకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా టీసీ సిబ్బంది తప్పనిసరిగా కొంతమంది ప్యాసింజర్ ఐడీలను ప్రతీ ట్రిప్‌లో తనిఖీ చేసేలా చూడాలని స్పష్టం చేశారు. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా(యూఐడీఏఐ) అభివృద్ధి చేసిన ఎం ఆధార్ ప్రయాణికుల ధ్రువీకరణని పరిశీలించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైల్వే భావిస్తోంది. ఈ యాప్‌లో పలు రకాల ఫీచర్లు ఉన్నాయి. ముఖ్యంగా క్యూఆర్-కోడ్ ఆధారిత పరిశీలన ఉంది. ఇది ప్రయాణికుడి గుర్తింపును నిర్ధారిస్తుంది. ఆధార్ కార్డుపై ఉండే క్యూఆర్ కోడ్‌ని ఎం ఆధార్ స్కానర్ ద్వారా స్కానింగ్ చేస్తే ఫొటో, ఆధార్ నంబరు, పేరు, జనన తేదీ, చిరునామా, లింగం వంటి వివరాలు ఫోన్‌లో కనిపిస్తాయి. ఇది రియల్ టైంలో పని చేస్తుంది. ఈ యాప్ ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లోనూ పని చేస్తుంది. ఇది ఆధార్ కార్డుని దుర్వినియోగం చేసేవారికి ముకుతాడు వేసేందుకు ఉపయోగపడుతుందని రైల్వే బోర్డు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో టిక్కెట్ చెకింగ్ సిబ్బందిని ఎం ఆధార్ యాప్‌ని డౌన్‌లోడింగ్ చేసుకొని వినియోగించడంపై అవగాహన కల్పించాలని ఆదేశించింది. ఈ యాప్‌ని త్వరలోనే హ్యాండ్ హెల్డ్ టెర్మినల్(హెచ్‌హెచ్‌టీ)లకు కూడా ఇస్తామని పేర్కొంది. రైళ్లలో పని చేసే ఆన్‌బోర్డు కాంట్రాక్టు సిబ్బంది(ఆన్‌బోర్డు హౌస్ కీపింగ్ సర్వీసు, క్యాటరింగ్)ని కూడా తనిఖీ చేయాలని స్పష్టం చేసింది. నకిలీ ఆధార్ అని గ్రహిస్తే వెంటనే ఆర్‌పీఎఫ్/స్థానిక పోలీసులు/జీఆర్‌పీకి రిపోర్టు చేసి తగిన చర్యలు చేపట్టేలా చూడాలని రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. రైల్వేబోర్డు ఆదేశాలతో ఇక రైళ్లలో టిక్కెట్‌తో పాటు గుర్తింపు కార్డు తనిఖీలు ముమ్మరం కానున్నాయి.

రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద నిబంధనలు పాటించాలి

గుంటూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద పాదచారులు, వాహనదారులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని రైల్వే అధికారులు సూచించారు. గురువారం అంతర్జాతీయ రైల్వే లెవల్ క్రాసింగ్ దినోత్సవం సందర్భంగా పట్టాభిపురంలోని ఎల్‌సీ గేటు వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే రక్షక దళం అధికారులు మాట్లాడుతూ లెవల్ క్రాసింగ్ గేటు పడిన తర్వాత ఎవరూ దాటడానికి ప్రయత్నించకూడదని తెలిపారు. అది వారి ప్రాణాలకే ప్రమాదమన్నారు. అంతేకాకుండా రైల్వే చట్టం ప్రకారం నేరమని చెప్పారు. కాపలాదారులు లేని ఎల్‌సీ గేట్ల వద్ద రెండు వైపులా చూసుకొని, రైలు రావడం లేదని నిర్ధారించుకొన్న తర్వాతనే గేటు దాటాలన్నారు. అలానే ఎల్‌సీ గేట్ల వద్ద రోడ్లపై ఉన్న డివైడర్లకు ఒకవైపునే వాహనదారులు నిరీక్షించాలని చెప్పారు. రెండు వైపులా ఉంటే గేటు తెరిచిన తర్వాత ట్రాఫిక్ స్తంభించిపోయే అవకాశం ఉందన్నారు.

జీజీహెచ్‌లో రూ.10.50 కోట్లతో.. ఆర్థో, ట్రామా బ్లాక్

● నిర్మాణానికి ముందుకొచ్చిన దక్కన్ టుబాకో సంస్థ

● నిర్మాణానికి అనుమతి మంజూరు చేసిన ప్రభుత్వం

గుంటూరు మెడికల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న రోగుల రద్దీని దృష్టిలో ఉంచుకొని గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో కొత్తగా రూ.10.50 కోట్ల వ్యయంతో ఆర్థోపెడిక్, ట్రామా బ్లాక్‌ను నిర్మించనున్నారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) పథకం కింద గుంటూరుకు చెందిన ప్రముఖ పొగాకు ఎగుమతి సంస్థ దక్కన్ టుబాకో ఎక్స్‌పోర్ట్ ఈ నిర్మాణానికి ముందుకు వచ్చింది. నిర్మాణ వ్యయాన్ని విరాళంగా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ ప్రతినిధులు కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వికి లేఖ రాశారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకొనేందుకు వారు ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపారు. ఈ నేపథ్యంలో సీఎస్ఆర్ పథకం కింద ప్రభుత్వాస్పత్రిలో ఆర్థో, ట్రామా బ్లాక్ నిర్మించేందుకు దక్కన్ టొబాకో సంస్థకు అనుమతి మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆదేశాలు జారీ చేశారు. దక్కన్ టొబాకో సంస్థే ఈ బ్లాక్ నిర్మాణం చేపడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా దక్కన్ టొబాకో ప్రతినిధులు ట్రామా బ్లాక్ నిర్మాణ పనులను కిస్వా కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు అప్పగించారు. ప్రభుత్వానికి చెందిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ) భవన నిర్మాణ పనులను పర్యవేక్షించడంతో పాటు సాంకేతికపరమైన సలహాలు అందిస్తుంది. నిర్మాణం పూర్తయిన అనంతరం ఈ ఆర్థో ట్రామా బ్లాక్‌కు దక్కన్ టుబాకో గ్రూపు కంపెనీల వ్యవస్థాపకులు దివంగత అజీజ్ ఖాన్ పేరిట నామకరణం చేస్తారు. ఇందుకు ప్రభుత్వం అనుమతించింది.

మాచర్లలో మార్పు..

● పురపాలక సంఘంలో పూర్తిస్థాయి అధికారం టీడీపీదే

● అభివృద్ధి పనులకు ప్రణాళికలు, నిధులకు ప్రతిపాదనలు

● ఎమ్మెల్యే జూలకంటి సహకారంతో.. మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్ ముందుకు



మాచర్ల పురపాలక సంఘ కార్యాలయం చైర్మన్ మదార్ సాహెబ్

మాచర్లటౌన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పురపాలక సంఘంలో పూర్తిస్థాయి అధికారం టీడీపీకి దక్కింది. గత పురపాలక సంఘ ఎన్నికల్లో ఏకగ్రీవంగా వైసీపీ తరుపున 31 మంది కౌన్సిలర్లు ఎన్నిక కావడంతో చైర్మన్ పీఠం ఆ పార్టీ హస్తగతమైంది. కూటమి ప్రభుత్వం వచ్చాక కౌన్సిలర్లు 21 మంది టీడీపీ తీర్థం పుచ్చుకోవడంతో చైర్మన్ పీఠం టీడీపీ వశమైంది. దీంతో పూర్తిస్థాయి చైర్మన్‌గా షేక్ మదార్‌సాహెబ్ ఎన్నికయ్యారు. సుదీర్ఘ కాలం రాజకీయ అనుభవం ఉన్న మదార్‌సాహెబ్ ఆధ్వర్యాన మాచర్ల పట్టణం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అప్పటి ఎమ్మెల్యే జూలకంటి దుర్గాంబ సమయంలో పురపాలక సంఘ చైర్మన్ మదార్‌సాహెబ్ సోదరుడు సత్తార్‌సాహెబ్ ఎన్నికయ్యారు. ఐదేళ్లపాటు కొనసాగారు. తదుపరి అదే కుటుంబం నుంచి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మదార్‌సాహెబ్ చైర్మన్ కావడం విశేషం.

పట్టణాభివృద్ధికి ప్రణాళికలు

మాచర్ల పురపాలక సంఘం ఏర్పడ్డాక తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పట్టణాభివృద్ధి జరిగిందని చెప్పుకోవచ్చు. చంద్రవంక నదిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి, పురపాలక సంఘంలో హైలెవల్ వాటర్ ట్యాంకులు, కుడి కాలువ నుంచి మున్సిపల్ స్టోరేజీ ట్యాంకు, సపరేట్ వాటర్ లైన్సు వంటివి టీడీపీ హయాంలోనే జరిగాయి. అలాగే ప్రస్తుతం మాచర్ల పట్టణాన్ని మోడల్ మార్చేందుకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రూ.54 కోట్లతో రింగురోడ్డు నుంచి రైల్వే గేటు వరకు సీసీ రోడ్లు, రైలు గేటు నుంచి శివప్రియ నగర్ బైపాస్ క్రాస్ వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రెయిన్స్, విద్యుత్ లైన్స్, వాటర్ లైన్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తాగు నీటి సమస్య పరిష్కారానికి అమృత్ పథకం కింద రూ.136 కోట్లు మంజూరు చేయించుకోగలిగారు. ఈ పథకం ద్వారా బుగ్గ వాగు రిజర్వాయర్ నుంచి మాచర్ల పట్టణానికి రక్షిత మంచినీరు, ఫిల్టర్ హౌస్, హైలెవల్ వాటర్ ట్యాంకు, 24 గంటలు నీటి సరఫరా చేసేందుకు అవకాశముంది. అలాగే మినీ స్టేడియం, పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు భూమి కూడా సేకరించి ప్రభుత్వ అనుమతి కోసం పంపడం జరిగింది. అంతేకాకుండా పట్టణంలో అంతర్గత సీసీ రోడ్ల ఏర్పాటుకు రూ.5 కోట్లు మంజూరయ్యాయి. ఇలా పట్టణాభివృద్ధి కోసం చైర్మన్ మదార్‌సాహెబ్ కృషి చేస్తున్నారు.

మార్కెట్లు లేక సమస్యలు

పట్టణంలో కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన మటన్ మార్కెట్‌కు వసతులు సరిగా లేకపోవడంతో మాంసం విక్రయదారులు రోడ్లపైనే అమ్మకాలు నిర్వహిస్తున్నారు. చేపల మార్కెట్ కూడా అందుబాటులో లేకపోవడంతో విక్రేతలు ఎక్కడపడితే అక్కడ వీధుల వెంబడి చేపల వ్యర్థాలు వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ముఖ్యంగా శ్లాటర్‌హౌస్ ఏర్పాటు చేసి మటన్ మార్కెట్‌కు సదుపాయాలు కల్పిస్తే సమస్య పరిష్కారమవుతుంది.

రోడ్లపైనే ఫ్రూట్ మార్కెట్

పట్టణంలో ఫ్రూట్ మార్కెట్‌కు స్థలం కేటాయించకపోవడంతో తోపుడు బండ్లతో రోడ్లపై అడ్డంగా వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. చిన్నస్థాయి వ్యాపారాలు కూడా మార్కెట్ సదుపాయం లేక రోడ్లపైనే వెళ్లదీయాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే అంబులెన్స్‌కూ ఈ బండ్లు అడ్డుగా ఉండడంతో రోగులకు కూడా ఇబ్బంది కలుగక తప్పడం లేదు. ఫ్రూట్ మార్కెట్‌కు స్థలం కేటాయించి, సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

అవీ.. ఇవీ..

విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం

వేటపాలెం(చీరాల), జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరాకు తాత్కాలిక అంతరాయం కలుగుతోందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని అక్కయ్యపాలెం ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో అక్కయ్యపాలెం, లక్ష్మీపురం ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మంకెనవారిపాలెం, రామనగర్, చెన్నబజార్, రెడ్డిబజార్, రైల్వే స్టేషన్ రోడ్డు, లైబ్రరీ రోడ్డు, వేటపాలెం గడియార స్థంభం ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని చెప్పారు. అనంతరం యథావిధిగా విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

ఇంకొల్లు : మండలంలోని ఇడుపులపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని వంకాయలపాడు ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఈ రోజు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ రామకృష్ణ తెలిపారు. వంకాయలపాడు, పూసపాడు, సుబ్బారెడ్డిపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ అంతరాయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నివేదిత విద్యార్థులకు ప్రతిభా పురస్కారం

ఇంకొల్లు, జూన్ 5,(ఆంధ్రజ్యోతి) : 2024-25వ విద్యాసంవత్సరానికిగాను 10వ తరగతి ప్రతిభ అవార్డులకు ఇంకొల్లు నివేదిత హైస్కూల్ విద్యార్థులు మాదాల సిద్ధార్థ, కుమ్మరి అమిత్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులను, విద్యార్థులను గురువారం ఆ పాఠశాల ఛైర్మన్ సుబ్బారావు, అకడమిక్ డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి అభినందించారు.

ప్రతిభా పురస్కారానికి కొప్పెరపాడు విద్యార్థుల ఎంపిక

బల్లికురవ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొప్పెరపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు నాగచరణ్ తేజ, మాదాల హేమ స్రవంతిలను ప్రభుత్వం ప్రతిభ పురస్కారాలకు ఎంపిక చేసిందని హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఇద్దరు విద్యార్థులు చదువులో రాణించడంతో ప్రభుత్వం జనరల్ కేటగిరిలో ప్రతిభ పురస్కారానికి ఎంపిక చేసిందన్నారు. వీరికి రూ.20 వేల నగదు అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈవో రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.

ప్రతిభా అవార్డులకు విద్యార్థుల ఎంపిక

మార్టూరు, జూన్5 (ఆంధ్రజ్యోతి): మార్టూరులో రాయల్ జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్‌లో జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఓబులశెట్టి దిలీప్ (989)బద్దేటి అనూహ్య (964)అనే ఇద్దరు విద్యార్థులు ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ వీరగంధం శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.20 వేలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం, పతకం ఇస్తామన్నారు.

విద్యామిత్ర కిట్లు అందజేత

ఇంకొల్లు, జూన్ 5,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు మండలంలోని పాఠశాలలకు సర్వేపల్లిరాధాకృష్ణన్ కిట్లు అందజేత కార్యక్రమం గురువారం ప్రారంభించి నట్లు ఎంఈవో శ్రీనివాసరావు తెలిపారు. 1848 బెల్ట్స్, 1386 బ్యాగ్‌లు, 2479 షూస్ 14462 నోట్‌బుక్స్, 2545 యూనిఫాంలు,494 నిఘంటువుల 12238 టెస్ట్‌బుక్స్ వచ్చాయన్నారు. మండలంలో అన్ని పాఠశాలలకు గురువారం, శుక్రవారం అందజేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం అన్ని పాఠశాలలకు అందజేసే ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.

రూఫ్‌టాప్ సోలార్‌పై అవగాహన

అద్దంకి, జూన్5 (ఆంధ్రజ్యోతి): ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రజలలో అవగాహన కల్పించాలని మున్సిపల్ రవీంద్ర అన్నారు. సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రజలలో అవగాహన పెంచేందుకు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్‌లో కౌన్సిలర్లు, టీడీపీ నేతలతో కమీషనర్ రవీంద్ర, సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రవేట్ లిమిటెడ్ ప్రతినిధి చం ద్రశేఖర్ లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ రవీం ద్ర మాట్లాడుతూ సోలార్ యూనిట్ లు ఏర్పాటు తో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఇళ్లకు వినియోగించే విద్యుత్ బిల్లుల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ ఇస్తోందని, మిగిలిన మొత్తానికి బ్యాంకుల నుండి రుణం తీసుకునే అవకాశం ఉందన్నారు. వైస్ ఛైర్మన్ దేసు పద్మేష్, కౌన్సిలర్లు టీడీపీ నేతలు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

వేటపాలెం(చీరాల), జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అక్కయ్యపాలెం జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డిన తల్లీ కొడుకుల్లో కుమారుడు మృతిచెందాడు. చీరాల శాంతి నగర్‌కు చెందిన ఐనంపూడి రత్నకుమారి కుటుంబంతో వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలో కోళ్ల పెంపకం వద్ద ఉంటున్నారు. ఇదిలా గతనెల 28న ద్విచక్ర వాహనంపై కుమారుడితో తల్లి చీరాల వైపుకు వస్తుండగా చీరాల నుంచి ఒంగోలుకు వెళుతున్న కారు వీరిని వేగంగా ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరూ గాల్లోకి ఎగిరి పొలాల్లో పడ్డారు. దీంతో తల్లికి కుడి కాలు పూర్తిగా దెబ్బతింది. అలాగే కుమారుడికి కుడి కాలు, చేయి తీవ్రంగా దెబ్బతిన్నాయి. స్థానికులు 108 సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించగా అక్కడ చికిత్స పొందుతున్న కుమారుడు జ్యోయల్ గురువారం మృతి చెందినట్లు వేటపాలెం పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేశారు. తల్లి చికిత్స పొందుతోంది.

వ్యక్తి ఆత్మహత్యా యత్నం

బల్లికురవ. జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రామాంజనేయపురం గ్రామంలో గురువారం నాగిపోగు యేసురత్నం అనే వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. అందిన సమాచారం మేరకు రామాంజనేయపురం గ్రామంలో యేసురత్నానికి చెందిన స్థలం కొంతకాలం నుంచి వివాదంలో ఉంది. దీంతో అయన పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే అయనను వారి కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు


రోడ్డు అంచులో పడిపోయిన కృష్ణ

పంగులూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని మరో గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీ కొంది. దీంతో వ్యక్తికి కాలు విరిగిన ఘటన గురువారం చోటు చేసుకొంది. అందిన సమాచారం మేరకు మార్టూరు పట్టణానికి చెందిన వసంత కృష్ణ గురువారం ద్విచక్ర వాహనంపై అద్దంకి వెళుతుండగా అదే రహదారిలో వేగంగా వెళుతున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో టీడీపీ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ఘటనలో వసంత కృష్ణ ఎడమకాలు ఎముక విరిగి తీవ్రగాయమైంది. గాయపడిన వ్యక్తిని హైవే అంబులెన్స్‌లో ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఎస్‌ఐ వినోద్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్లపై గుంతలనైనా పూడ్చరూ..!



యనమదల నుంచి యద్దనపూడి వరకు ఉన్న రోడ్డు, మార్టూరు నుండి దండుదారి వరకు గుంతలు మయంగా ఉన్న రోడ్డు

కనీసం మరమ్మతులైనా చేయాలని వినతి

యద్దనపూడి (మార్టూరు) జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల మధ్య ఉన్న రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

యద్దనపూడి మండలంలో ముఖ్యంగా గన్నవరం నుంచి పూనూరు గ్రామాల మధ్య రహదారి సక్రమంగా లేకపోవడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. అదేవిదంగా యనమదల నుంచి యద్దనపూడి గ్రామం వరకు సింగిల్ రోడ్డుపై ఏర్పడిన గుంతలు కారణంగా ద్విచక్రవాహనదారులు, కార్లు, ఆటో వాలాలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రావెల్ ను తరలించే భారీటిప్పర్ల కారణంగా రోడ్డుపై భారీగుంతలు పడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా యద్దనపూడి నుంచి వింజనంపాడు రోడ్డు కూడా వాహనచోదకులకు ఇబ్బందిగా ఉంది. ఇక మార్టూరు వాగుపై ఉన్న వంతెన నుంచి గన్నవరం రోడ్డులో దండుదారి వరకు రోడ్డు పూర్తిగా గోతుల మయమైంది. రోజూ నిత్యం వాహనాలు తిరిగే ఈ రహదారులపై ప్రయాణిస్తున్న ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులైనా చేయవలసిన అవసరం ఉంది. ప్రజానీకం కూడా గోతులను పూడ్చివేసి ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

వైభవంగా హనుమసాయి కుటీర 18వ వార్షికోత్సవం

చినగంజాం, జూన్ 5(ఆంధ్రజ్యోతి) : చినగంజాంలోని హనుమసాయి కుటీరంలోని షిరిడి సాయిబాబా మందిరంలో 18వ వార్షికోత్సవ పూజలు గురువారం వైభవంగా నిర్వహించారు. షిరిడి సాయిమందిరంలో వేంచేసిన మహాగణపతి, దత్తాత్రేయ, ధ్యానాంజనేయ, సుబ్రహ్మణ్యస్వామి సహిత సాయిబాబా వారి పాలరాతి విగ్రహ ప్రతిష్ఠ 18వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. వేకువజామున బాబా చిత్రపటంతో చినగంజాం వీధులలో భక్తులు నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి సాయినాథునికి సుప్రభాత సేవ, కాకడహారతి నిర్వహించి, తదనంతరం విఘ్నేశ్వర పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఆధ్వర్యంలో సాయినాథుని నూతన వస్త్రాలతో, పలురకాల పూలమాలలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం పుణ్యాహవాచన. మంటపారాధన, బాబా వారికి ఆస్థాన పరివార దేవతలకు పంచామృత మహన్యాస పూర్వక అభిషేక కార్యక్రమాలు, అలంకారములు, సహస్ర నామార్చన, నివేదన, హారతి తదితర పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను వినియోగం చేశారు. సమీప గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ధునిలో కొబ్బరికాయలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం రెండు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. శ్రీహనుమసాయి కుటీర ట్రస్టు సభ్యులు, అంకిత సాయి భక్తులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

మంత్రి గొట్టిపాటి రవికుమార్


మొక్కలు నాటుతున్న మంత్రి రవికుమార్

మేదరమెట్ల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ సమాజంలో అందరి బాధ్యతని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గురవారం మండలంలోని రావినూతలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రావి నూతలలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, గతంలో జగన్ ఎక్కడికి వెళ్లినా మొక్కలు నరికి విధ్వంసం సృష్టించారున్నారు. తమది మొక్కలు నాటే ప్రభుత్వమన్నారు. పర్యావరణ హితం కోసం కోట్లాది మొక్కలు నాటాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా ఒక్క మొక్కనైనా నాటాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల మొక్కల సంరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలు అధికంగా కురిస్తాయన్నారు. మొక్కలు నాటడంపై అందరూ మక్కువ పెంచుకోవాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచి విజయ వీణ, టీడీపీ నాయకులు కారసాల నాగేశ్వరరావు(బాబు), మోపర్తి లక్ష్మీనారాయణ, పిన్నక హనుమయ్య, కే.గురుబాబు, ప్రసాద్ కుమార్, సుబ్బయ్య పాల్గొన్నారు.

పలువురికి మంత్రి పరామర్శ

మేదరమెట్ల : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తమ్మవరం టీడీపీ నాయకుడు కరిచేటి రాంబాబు సోదరుడు వెంకటరావు మృతి చెందాడు. గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ తమ్మవరంలోని వెంకటరావు కుటుంబ సభ్యులను వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు మండలంలో ఆయన పలు వివాహ కార్యక్రమాలకు హాజరయ్యారు.

గిట్టుబాటు ధరల కోసం పొగాకు రైతుల నిరసన

నోబిడ్‌లు నివారించాలి

లోగ్రేడ్‌ను కొనుగోలు చేయాలని డిమాండ్


నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

ఒంగోలు(రూరల్), జూన్5(ఆంధ్రజ్యోతి): ఒం గోలు పొగాకు వేలంకేంద్రం-2లో రైతులు గిట్టు బాటు ధరల కోసం గురువారం వేలం ప్రక్రియ ను నిలుపుదల చేశారు. అనంతరం నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు. సుమారు రెండు గంటల పాటు వేలాన్ని నిలుపుదల చేసి తమకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎఫ్-2రకం కూడా అతి తక్కువగా కిలో రూ.220కు కొనుగోలు చేయడం దారుణంగా ఉం దన్నారు. నాణ్యమైన పొగాకును కూడా నోబిడ్ చేశారని ఆరోపించారు. లోగ్రేడ్‌లు, మధ్య ర కం బేళ్లను అతి తక్కువ ధరలకు కొనుగోలు చే యటంపై ఆవేదన వ్యక్తం చేశారు. బోర్డు ఆర్ ఎం ఎం.లక్ష్మణరావు, వేలం నిర్వహణాదికారి జె.తులసిలను వారు ప్రశ్నించారు. దీంతో వారు స్పందిస్తూ అధిక ధరలకు కొనుగోలు చేయాలని వ్యాపారులతో ఎప్పటికప్పుడు సమావేశాలలో చె బుతున్నట్లు చెప్పారు. నోబిడ్‌లు నివారించటాని కి పూర్తిస్థాయిలో ప్రయత్నిస్తున్నాయని తెలిపా రు. వేలం నిర్వహణాధికారి తులసి మాట్లాడు తూ పొగాకు వేలం ప్రక్రియ నిలుపుదల చేయ డం సాధ్యం కాదన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాలు ఉంటేనే వేలం నిలుపుదల చేస్తామని తేల్చి చెప్పడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు గ్రామాల రైతుల పొగాకును వేలంలో ఉంచారు. అనంతరం వేలం తిరిగి ప్రారంభమైంది.

3 బేళ్లు మాత్రమే తీసుకురావాలి

పొగాకు రైతులు 6వ తేదీ నుంచి బ్యారన్‌కు మూడు బేళ్లు మాత్రమే తీసుకురావాలని వేలం నిర్వహణాధికారి జె.తులసి ఒక ప్రకటనలో తెలిపారు. 8వ రౌండ్ షెడ్యూల్ ప్రకారం 6వ తేదీన పోతవరం, వెంగముక్కపాలెం, సర్వేరెడ్డిపాలెం, కె.మామిడిపాలెం, యరజర్ల, చెరుకువు కొమ్ము పాలెం, 9న ఒంగోలు, గుత్తికొండవారిపాలెం, అనుబ్రోలువారిపాలెం, కేశినేనివారిపాలెం, ప్రాసంగలపాడు, ఉప్పుగుండూరు, చదలవాడ, కొప్పోలు, సూరారెడ్డిపాలెం, 10న అమ్మనబ్రోలు, చవటపాలెం, రాపర్ల, మాచవరం, 11న నాగులుప్పలపాడు, ఒమ్మెవరం, ఓబన్నపాలెం, మండవవారిపాలెం, ముక్తినూతలపాడు గ్రామాల పొగాకు బేళ్లను వేలానికి తీసుకురావాలని కోరారు.

సుప్రీంకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలి

విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్


సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్, జేఏసీ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ భారతదేశంలో సుప్రీంకోర్టు బెంచ్‌తో పాటు రెండవ పార్లమెంట్‌ను ఏర్పాటు చేయాలని ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ డిమాండ్ చేశారు. స్థానిక సంతపేటలోని సంఘ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో రెండవ పార్లమెంట్‌ను ఏర్పాటు చేసి శీతాకాల సమావేశాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌బీఐ అనుబంధ బ్యాంకులలో సిబిల్ స్కోర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్ పేరుతో జాతీయసహకార బ్యాంకును ఏర్పాటు చేయాలని కోరారు. దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీతో పాటు దేశ రెండవ రాజధానిగా అమరావతిని కేంద్రం ప్రకటించాలని కోరారు. అందుకోసం విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో దళిత జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు రెబ్బవరపు ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షుడు బత్తుల సుబ్బయ్య, అంబేడ్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, జేఏసీ నాయకులు కొమ్ము రాజీవ్, సూర్యసాగర్, కృష్ణ, బెంజిమెన్, ఈస్టర్ పాల్గొన్నారు.

పనిగంటల పెంపును ఉపసంహరించుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కార్మికులపై పెంచిన పది గంటల పనిదినాలను పెంచుతూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మునిసిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు డిమాం డ్ చేశారు. పనిగంటలను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం స్థానిక అద్దంకి బ స్టాండులో మునిసిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బి.అరుణ, శ్రీదేవి, డి.వెంకట్రావు, కె.మరియమ్మ, పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు: కార్మికుల పనిగంటలను పెంచుతూ రాష్ట్ర మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని ఖండిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.సుబ్బారావు తెలిపారు. మ ద్దిపాడులో గురువారం ఆయన మాట్లాడుతూ 8 గంటల పనిదినాన్ని 10 గంటలకు పెంచటం తగదన్నారు.

యువకుడు అనుమానాస్పద మృతి

ఒంగోలు క్రైం, జూన్5(ఆంధ్రజ్యోతి): యువకుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన ఒంగో లులోని రైల్వేస్టేషన్ సమీపంలోని కేవీఆర్ లాడ్జి ఎదు రు జరిగింది. సుమారు 30 ఏళ్ల వయస్సు గల గు ర్తుతెలియని యువకుడు గురువారం మృతి చెంది ప డి ఉన్నాడు. ఎలాంటి గాయాలు శరీరంపై కనిపించ డం లేదు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు దొ రకలేదని టూటౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. దీంతో మృతదేహాన్ని రిమ్స్‌లో భద్రపరుస్తున్నామని, వివరాలు తెలిసిన వారు 9121102124 సెల్‌నంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

బీమా నమోదుతో అధిక ప్రయోజనాలు


చెక్కు అందజేస్తున్న మేనేజర్ శీనానాయక్

బల్లికురవ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల బీమా పథకాలలో నమోదైన వారు ధీమాగా జీవనం సాగించవచ్చని, బల్లికురవ ఏపీజీబీ బ్యాంకు చీఫ్ మేనేజర్ కె. శీనానాయక్ పేర్కొన్నారు. మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన జాగర్లమూడి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకంలో రూ.20 రుపాయిల ప్రీమియం చెల్లించాడు. దీంతో ప్రభుత్వం నుంచి బ్యాంకు ద్వారా రూ.2 లక్షలు మంజూరైంది. ఈ నగదును గురువారం బ్యాంకు మేనేజర్ శీనానాయక్ మృతుడికి నామినిగా ఉన్న అయన భార్య శ్రీదేవికి నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్న ప్రతి వ్యక్తి బీమా పథకాలలో నమోదు చేయించుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా ఖాతాదారులు మృతిచెందితే వారికి వెంటనే నగదు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మేనేజర్ రవీంద్రబాబు, అసిస్టెంట్ మేనేజర్లు బిందు మాధవి పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం


విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న సర్పంచ్ ఆత్మారావు

చినగంజాం, జూన్ 5(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చినగంజాం గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ఎస్.నరసింహారావులు అన్నారు. శాఖా గ్రంథాలయం చినగంజాంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. 2025 ఏప్రిల్ 28వ తేదీ నుంచి విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకులు ఏ.మోహనలక్ష్మీనరసింహాచార్యులు తెలిపారు. విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు కంప్యూటర్, పుస్తక పఠనం, పెయింటింగ్, యోగ తదితర విషయాలలో రిసోర్సుపర్సన్ల శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని గ్రామ సర్పంచ్ సూచించారు. వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో పాల్గొన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు, వివిధ పోటీలలో విజేతలైన వారికి బహుమతులను గ్రామ సర్పంచ్, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు అందజేశారు. వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, స్నాక్స్, శీతల పానీయాలులను దాత రిటైర్డ్ ఆర్‌పీఎఫ్ ఏఎస్‌ఐ జగన్నాథరావు అందజేసినట్లు గ్రంథపాలకులు తెలిపారు. గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రిస్సోపర్సన్లు వై.రామాంజనేయులు, పి.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పల్లపోలు లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు




లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

ఒంగోలు(రూరల్), జూన్5 (ఆంధ్ర జ్యోతి): మచిలీపట్నంలో ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు జరిగే జాతీ యస్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు ఇరు వురు జిల్లా క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గురువారం ఒంగోలులో క్రీడాకారులు లక్ష్మారెడ్డి, రా జశేఖర్‌రెడ్డిని జిల్లా కబడ్డీ అసోషియో షన్ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో అసోషియోన్ అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, ఛైర్మన్ ఎన్.చంద్ర మోహన్‌రెడ్డి, కార్యదర్శి వై.పూర్ణచంద్రరావు, కోశాధికారి డి.రమేష్‌బాబు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శిరిగిరి రంగారావు, గడ్డం శ్రీనివాసరావు, కొన్నె ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న బిల్లుల బాధలు

(5వ పేజీ తరువాయి)

జరిగాయి. మొదటి రెండు వారాలు చెల్లింపులు సక్రమంగా జరిగాయి. బిల్లులు వెనువెంటనే వస్తాయనే ఆశతో పెద్ద ఎత్తున పనులు చేశారు. పల్నాడు జిల్లాలో రూ.90.49 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.62.18, గుంటూరు జిల్లాలో రూ.13.79 కోట్లు బిల్లుల బకాయిలున్నాయి.

గోకులాల బిల్లుల పరిస్థితి అలానే ఉంది. పల్నాడు జిల్లాలో 702, బాపట్ల జిల్లాలో 691, గుంటూరు జిల్లాలో 383 షెడ్ల నిర్మాణం చేపట్టారు. వీటిలో పల్నాడులో 513, బాపట్లలో 539, గుంటూరులో 259 పూర్తి అయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మిగిలిన షెడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. విడతల వారీగా బిల్లులు చెల్లింపులు లేకపోవడంతో షెడ్ల నిర్మాణాలను పాడి రైతులు నిలిపివేశారు. అధిక శాతం షెడ్లు నాలుగు నుంచి ఆరు పశువుల యూనిట్ల నిర్మాణం చేపట్టారు. దాదాపు మూడు జిల్లాల్లో రూ.19 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉన్నట్లు ఉపాధి హామీ అధికారుల లెక్కలు తెలియజేస్తున్నాయి. గోకులాల బిల్లులు కూడా త్వరలోనే చెల్లించనున్నారు.

లెదర్ పార్కుకు స్థల పరిశీలన

(5వ పేజీ తరువాయి)

వనరుల గురించి తహసీల్దారు పుల్లారావు, డీటీ కొండారెడ్డి, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ తోట సిద్ధయ్య, వీఆర్వో కొండ కంపెనీ ప్రతినిధులకు వివరించారు.

2027లో ఉత్పత్తి ప్రారంభం..

ఆరు మిలియన్ డాలర్లతో(రూ.520 కోట్లు) స్థాపించి 2027లో ఉత్పత్తి ప్రారంభిస్తామని బ్రైస్లీ తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2026 లెదర్ పార్కును ఏర్పాటు చెయ్యాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. తొలుత తమిళనాడులో ఏర్పాటు చెయ్యాలని అనుకున్నామని, అయితే ఆంధ్రప్రదేశ్‌లో వనరులు అధికంగా ఉండడంతో ఇక్కడకు వచ్చామన్నారు. ఇక్కడ కంపెనీలో 2500 మంది ఉపాధి లభిస్తుందన్నారు. ఇండియా, బంగ్లాదేశ్ పారిశ్రామిక మేనేజర్ లెనిన్ మాట్లాడుతూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు లెదర్‌పార్కుపై ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారన్నారు. కంపెనీ ప్రతినిధులు సంతృప్తి మేరకు 100 శాతం వినుకొండకు లెదర్ పార్కు వస్తుందన్నారు. వీరి వెంట కంపెనీ గైడ్ గోపాలకృష్ణ, ఎమ్మెల్యే పీపీ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అమరావతి.. ఆహ్లాదం

(5వ పేజీ తరువాయి)

అటవీ పరిరక్షణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా పని చేస్తున్న కొమ్మిర అంకారావు లాంటివ్యక్తి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. అంకారావు గురించి తెలుసుకుంటున్న కొద్దీ ఆసక్తికరంగా ఉందని చెప్పారు. ఆయనకులాగా తాను కూడా కోటి మొక్కలు నాటాక సగర్వంగా మాట్లాడతానని చెప్పారు. ఈ ఏడాది కోటి మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుంటానన్నారు. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణంపై అవగాహన కలిగిన గొప్ప వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. నీరు-చెట్టు వంటి పనులు చంద్రబాబు హయాంలో విజయవంతంగా జరిగాయన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య, ఏడీసీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఏకే.నాయక్, ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ, రాజధాని గ్రామాల రైతులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభం

బల్లికురవ. జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వైదన గ్రామంలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహంలో నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని వసతి గృహ సంక్షేమాధికారి నెహేమ్యా తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, రెండేళ్ల నుంచి వసతి గృహంలో విద్యార్థులు ఉండే గదులు మరమ్మతులు చేయక పోవడంతో విద్యార్థులు లేక వసతిగృహం మూత పడిందన్నారు. ఈ ఏడాది విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో రూ. 50 లక్షల వరకు నిధులు మంజురు చేయగా, వసతి గృహంలో గదులను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టారన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. వందమంది విద్యార్థులు ఉండేలా వసతి గదులను మర్మతులు చేసినట్లు తెలిపారు. 3వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు వసతి గృహంలో చేరాలని ఆసక్తి ఉంటే వెంటనే 9912261472 నంబరును సంప్రదించాలని అయన కోరారు.

గోవాడ రోడ్డుకు ఆర్చ్ ఏర్పాటుకు సన్నాహాలు

ఎన్టీఆర్ మార్గంగా నామకరణం



సిద్ధం చేసిన ఆర్చి

అద్దంకి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవాడ రోడ్డుకు ఎన్టీఆర్ మార్గంగా నామకరణం చేశారు. ఏడేళ్ల క్రితం ఏర్పాటు చేసేందుకు ఆర్చ్ వివిధ కారణాలతో నిలిచిపోయింది. ఎట్టకేలకు ఏర్పాటుకు గోవాడ గ్రామ టీడీపీ ఆధ్వ ర్యంలో పనులు చేస్తున్నారు. రెండు దశా బ్దాల క్రితం నిర్మాణం చేసిన తారు రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయించారు. దీంతో రోడ్డు నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. అదేసమయంలో ఆర్చ్ ఏర్పాటుకు కూడా మాజీ సర్పంచ్ పుట్టా దేవీ సాంబశివరావు ఆధ్వ ర్యంలో సిద్ధం చేస్తున్నారు. త్వరలో మంత్రి రవికుమార్ చేతుల మీదగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దనే నిత్యవసర సరుకులు

పర్చూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : 65 సంవత్సరాలు దాటిన వృద్ధులతోపాటు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటివద్దనే ప్రభుత్వ నిత్యవసర వస్తువులను అందజేస్తోందని తహసీల్దార్ పి.బ్రహ్మయ్య తెలిపారు. బయోమెట్రిక్‌పడని వృద్ధులకు, దివ్యాంగులకు గురువారం రెవెన్యూ శాఖ సారధ్యంలో ఇంటింటికి తిరిగి నిత్యవసర వస్తువులను అంద జేశారు. కార్యక్రమంలో భాగంగా పర్చూరు ముస్లిం వీదిలోని పలు కుంటుంబాలకు సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌వో యార్లగడ్డ శ్రీనివాస రావు సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

- మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



పంగులూరులో మొక్కనాటుతున్న మంత్రి రవికుమార్, బొబ్బేపల్లిలో మొక్కలు నాటుతున్న ఉపాధి కూలీలు

పంగులూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని చందలూరు గ్రామంలో గురు వారం జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలునాటారు. సమాజంలో ప్రతివ్యక్తి మొక్కలు నాటిచెట్లను పెంచడం బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూపారాణి, తహసీల్దార్ సింగారావు, సర్పంచ్ పెంట్యాల కృష్ణారావు, విద్యుత్ ఈఈ మస్తానరావు, ఏఈ అనిల్‌కుమార్, స్థానిక నేతలు కేవీ. సుబ్బారావు, పెంట్యాల వెంకటేశ్వర్లు, మురకొండ సుబ్బారావు, కసుకర్తి సత్యం, రమేష్, ఏడుకొండలు, శేఖర్, జగన్, భానుప్రకాష్, రామాంజనేయులు, స్థానిక నేతలు పాల్గొన్నారు

బల్లికురవ : సమాజంలో పచ్చదనంతో పాటు పర్యావరణాన్ని ప్రతిఒక్కరూ కాపాడలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో బాలమ్మ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కొప్పెరపాడు, ఎస్ఎల్ గుడిపాడు గ్రామాలలో డిప్యూటీ సీఈవో బాలమ్మ, ఎంపీడీవో కుసుమకుమారి మొక్కలను నాటారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ మొక్కలను నాటడంతో పాటు వాటిని పెంచే బాధ్యత ప్రజలు తీసుకోవాలన్నారు. నేటి మొక్కలే భవిష్యత్‌లో నీడ నిచ్చే వృక్షాలు అవుతాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు నాగినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : విద్యార్థులు బాల్యం నుండే పర్యావరణ పరిరక్షణ పట్ల అభిరుచిని అలవర్చుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు సౌజన్యంతో కాకానిపాలెంలోని జీఎస్ఆర్ హ్యాండ్ రైటింగ్ అండ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోచింగ్ సెంటర్ నందు బాల బాలికలకు వక్తృత్వ పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల బాలికలకు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. పాల్గొన్న విద్యార్థులకు మంచినీటి సీసాలు అందజేశారు. కార్యక్రమంలో చుండూరి మురళి సుధాకరరావు, అద్దంకి లేవి ప్రసాద్, జి. రమేష్, జ్యోతి రమేష్, మలాది వాసు, హరిబాబు, గోవాడ శ్రీకాంత్ దస్తగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చీరాల : నియోజకవర్గం పరిధిలో గురువారం ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మునిసిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఆర్‌పీఎం హైస్కూల్లో నిర్వహించిన మొక్కలు పంపిణీ కార్యక్రమంలో యువ నాయకులు గౌరీ అమర్నాథ్ పాల్గొన్నారు. కాలుష్య నియంత్రణపై మాట్లాడారు. అలాగే అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఈ రఘురామ్, మెప్మా సీఎంఎం కొండయ్య, ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఈపూరుపాలెం బాలికోన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ మహమ్మారిని తరిమి కొట్టాలని నినదించారు. కార్యక్రమంలో ఏపీవో దాసు, గంజి పురుషోత్తం, జి.చంద్రమౌళి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐటీసీ ఆధ్వర్యంలో వాడరేవు సముద్రతీరంలో నిర్వహించిన పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొన్నారు. తోటవారి పాలెం గ్రామంలో నాదెండ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమం జరిగింది. వేటపాలెం మండల పరిధిలోని దోగుపర్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

మార్టూరు: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని పలుగ్రామాలలో మొక్కలను నాటారు.మండలంలోని బొబ్బేపల్లి గ్రామంలో ఉపాది పనులు జరుగుతున్న రోడ్డు వద్ద ఉపాది కూలీలతో గ్రామ టిడిపి నాయకులు తేలప్రోలు సాంబ శి వరావు పర్య వేక్షణలో మొక్కలను నాటారు.అదేవిదంగా కోలలపూడి గ్రామంలో సర్పంచ్ యం సతీష్ కుమార్ ఆద్వర్యంలో గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా,మరియు పొలాలకు వెళ్లె రోడ్డుకు ఇరువైపులా ఉపాది కార్మికులతో కలిసి మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్,ఫీల్డు అసిస్టెంట్ గాలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఇంకా యద్దనపూడి యంపిడివో కార్యాలయం వద్ద యంపిడివో మహమ్మద్ అఖీబ్ జావెద్ ఆద్వర్యంలో మొక్కలను నాటారు.


కోర్టు సముదాయంలో మొక్కనాటుతున్న న్యాయాధికారి అఖిల

అద్దంకి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి బి.అఖిల అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కోర్టు భవనాల సముదాయం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి అఖిల మొక్కలు నాటారు. అనంతరం న్యాయవాదులు నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అఖిల మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. మొక్కల ద్వారా స్వచ్ఛమైన గాలి వస్తుంద న్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు యడవల్లి శ్రీనివాసరావు, గృహలక్ష్మి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. అద్దంకి పట్టణంలోని పలు వార్డులలో కమిషనర్ రవీంద్ర ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. బీజేపీ ఆధ్వర్యంలో ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జిమ్ వద్ద జిల్లా అధ్యక్షులు బంగారుబాబు మొక్కలు నాటారు. 15, 16 వార్డులలో కూటమి నేతల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. 19వ వార్డులోని గొట్టిపాటినగర్‌లో కౌన్సిలర్ యేజెండ్ల నాగరాజు మొక్కలు నాటారు.




విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న రోటరీ క్లబ్ సభ్యులు, చీరాలలో అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్

ఇంజనీరింగ్ విద్యార్థినికి దాతల ఆర్థికసాయం


నగదును అందచేస్తున్న దాతలు

మార్టూరు, జూన్5 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదవడానికి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న జాహ్నవి అనే విద్యార్థినికి గురువారం స్థానిక అమ్మ ఆశ్రమంలో పలువురు దాతలు రూ.66500 నగదును అందించారు. పర్చూరు గ్రామానికి చెందిన వెల్లంకి గోవిందాచారి, లలిత దంపతుల కుమార్తె జాహ్నవి గుంటూరులో ఇంజనీరింగ్ సీఈసీ ఫైనల్ ఇయర్ చదవాల్సి ఉండగా ఆర్థికసాయం కోసం వారు అమ్మ ఆశ్రమాన్ని సంప్రదించారు. దీంతో ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు పలువురు దాతలు సహకారంతో జాహ్నవికి సాయం అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రావుల బాపయ్య, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా బాబు, పూసపాటి సాంబశివరావు, కొండముది రఘుబాబు, కొండిపర్తి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికులను బడిలో చేర్చండి



దుకాణాల్లో పరిశీలిస్తున్న అధికారులు

చీరాల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : బాలలను కార్మికులుగా కాకుండా బడిలో చేర్పి బంగారు భవిష్యత్తు అందించాలని అసిస్టెంట్ లేబర్ అధికారి సాయిజ్యోతి అన్నారు. గురువారం పట్టణంలో చైల్డ్ డ్రైవ్ నిర్వహించారు. ఈక్రమంలో పలు దుకాణాలను పరిశీలించి ఆయా నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే బాల కార్మికుడిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేశారు. షాడోస్ సంస్థ రాజా సాల్మన్, నాగరాజు, కిషోర్ తదతరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

హైదరాబాద్‌లోని మియాపూర్ వద్ద లారీని బస్సు ఢీకొట్టడంతో ఘటన

బల్లికురవ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముక్తేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురికి గురువారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని మియాపూర్ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు ముక్తేశ్వరం గ్రామానికి చెందిన యలగాల శ్రీనివాస రావు అనే వ్యక్తి హైదరాబాద్‌లో నూతన గృహం నిర్మించుకొని గృహప్రవేశం చేపట్టారు. ఆయన ఇంట్లో జరిగే కార్యక్రమానికి ముక్తేశ్వరం గ్రామం నుంచి బుధవారం రాత్రి పది మంది వరకు ప్రైవేట్ బస్సులో బయలుదేరి వెళ్లారు. గురువారం తెల్లవారు జామున ప్రైవేట్ బస్సు మియాపూర్ వద్దకు వెళ్లే సరికి రోడ్డుపక్కన ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ముక్తేశ్వరానికి చెందిన శివరాత్రి అనీల్, అంజమ్మ, యలగాల అంకమ్మలకు తీవ్రగాయాలయ్యాయి. కాగా మరి కొందరికి సల్ప గాయాలయ్యాయి. బస్సులో ముందు వరుసలో ఉన్న ఇతర ప్రాంతానికి చెందిన ఇరువురు మృతి చెందారని గాయపడిన వారు తెలిపారు. ప్రమాద వార్త తెలియగానే ముక్తేశ్వరంలో ఉన్న వారి బంధువులు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు.

కబ్జా కోరల్లో తీరం ?

విజయలక్ష్మీపురంలో అడ్డుకున్న స్థానికులు

చీరాల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సముద్రతీరం కొంచెం కొంచెం కబ్జా కోరల్లోకి వెళుతోంది. ఇప్పటికే సీఆర్‌జెడ్ నిబంధనలు అతి క్రమించి రిసార్ట్స్ నిర్మించుకుని పెద్దఎత్తునే చాలా మంది బడాబాబులు దందా సాగిస్తున్నారు. తాజాగా మండల పరిధిలోని విజయలక్ష్మీపురంలో కొందరు వ్యక్తులు ఏకంగా తీరంకట్టలను ట్రాక్టర్లతో చదును చేస్తున్నారు. ఈక్రమంలో ఇప్పటికే చాలా వరకు చదునైంది. అయితే మత్స్యసంపద వేటతో జీవనం సాగిస్తున్న వారికి కట్టలు తెగితే భవిష్యత్తు ఉండదు. దీంతో బుధవారం సాయంత్రం సమయంలో గ్రామస్థులంతా ఏకమై ట్రాక్టర్లను అడ్డగించారు. అలాగే విషయానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడుకు పంపారు. అయితే గ్రామం చీరాల పరిధిలో ఉన్నా, చదును జరుగుతున్న ప్రాంతం బాపట్ల పరిధిలోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు. విషయం ఇప్పటికే జిల్లాస్థాయి అధికారుల దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. వాస్తవాలను పరిశీలించి అక్రమార్కులు ఆట కట్టించకుంటే సముద్ర ఉధృతికి గ్రామాలే ఏకంగా కొట్టుకు పోయే ప్రమాదం లేకపోలేదు.

అదుపు తప్పి సర్వీస్ రోడ్డులోకి తిరగబడ్డ లారీ


రోడ్డుపై తిరగబడ్డ లారీ

పంగులూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముప్పవరం వద్ద జాతీయ రహదారి ఫ్లైఓవర్ ప్రారంభంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న మామిడికాయల లోడు లారీ సర్వీస్ రోడ్డులోకి తిరగబడింది. ఈ ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే ఒంగోలు నుంచి మామిడికాయల లోడుతో విజయవాడ వెళుతున్న మినీ లారీ ముప్పవరం ఫ్లై ఓవర్ పైకి చేరుకనే ప్రయత్నంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని సర్వీస్ రోడ్డులోకి తిరగబడింది. ఈ ఘటనలో లారీ నడుపుతున్న డ్రైవర్ తాజుద్దీన్ ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డాడు. హైవే పెట్రోలింగ్ సిబ్బంది స్థానిక పోలీసుల సాయంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.